

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
శనివారం 5 ఆగస్టు 2017



వరాలిమ్మ మహాలక్ష్మీ



శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

వివరాలు లోపలి పేజీల్లో ...

111 స్థానాల్లో టీఆర్ఎస్
గెలుస్తుంది


- వేరే పార్టీల వాళ్లకు నిద్ర పడతలేదు
- తెలంగాణ వస్తే ఏమొస్తుందన్నరు
- ఒక్కసారి పిట్టలవాడకు రండి
- రాష్ట్ర గృహనిర్మాణ,దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్

5

ఆరోగ్య కార్యకర్తగా
పనిచేస్తున్నా

- రోగులపై ప్రేమగా వ్యవహరించండి
- ఎంసీహెచ్‌లో 501 ప్రసవాలు జరిగినందుకు సిబ్బందిని అభినందించిన హరీశ్

3 లో





దేశంలోనే నంబర్ 1

హరీశ్ క్రమశిక్షణతోనే జిల్లాకు ఈ గుర్తింపు

ఎక్కడున్నా ఇక్కడి ప్రజలే ఆయన ఆలోచన
డబుల్ ఇళ్లను ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
దసరాలోపు ఊరూరా "డబుల్" పండుగలే
రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

5



నూతన రెండు పడకల గదుల ఇంట్లోకి సంతోషంగా అడుగుపెడుతున్న లబ్ధిదారు

మురిసిన పిట్టలవాడ • డబుల్ ఇళ్లు అమ్ముకుంటే జైలుకే • మీరు సుఖంగా ఉండాలనే మా తపన : మంత్రి హరీశ్

కేసీఆర్, కేటీఆర్ సిరిసిల్ల ప్రజలకు
క్షమాపణ చెప్పాలి

- నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి వారికి సమయం లేదా ?
- కేటీఆర్ రాజీనామా చేయాలి
- ఇసుక దందాలకు తొత్తులుగా మారిన టీఆర్ఎస్
- తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ

4



విలేకరులతో మాట్లాడుతున్న రమణ

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షిస్తాం



గ్రామహరిత సైనికుల శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గ్రామానికో హరిత సైనికుడు
- నేటి నుంచి గ్రామ హరిత సైనికులకు క్షేత్రస్థాయి శిక్షణ
- కోట్లాది రూపాయల ఖర్చుతో చేపడుతున్న కార్యక్రమం హరితహారం
- భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకునే మొక్కలు నాటే కార్యక్రమం
- 15రోజుల్లో హరిత సైనికులకు డ్రెస్సులు, సైకిళ్లు అందజేస్తాం
- వందశాతం మొక్కలను సంరక్షిస్తే నగదు ప్రోత్సాహకాలు
- జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి

4

ఇంటర్వ్యూ



విద్యుత్‌ను వృథా చేయొద్దు

● సిద్దిపేట జిల్లా విద్యుత్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కరుణాకర్‌బాబు

సిద్దిపేట మునిసిపాలిటీ : విద్యుత్‌ను వృథా చేయకుండా అవసరం మేరకు వాడుకోవాలని జిల్లా విద్యుత్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కరుణాకర్‌బాబు 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో తెలిపారు.

జిల్లాలో ఎన్ని వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి ?

సిద్దిపేట జిల్లాలో మొత్తం లక్షా 34 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాతో పడుతున్న అదనపు భారం ఎంత?

ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల కచ్చితమైన లెక్క తెలియట్లేదు. ఈ రెండు రోజులలో ఒక మిలియన్ అదనపు యూనిట్ల వాడకం మాత్రం పెరిగింది.

జిల్లాలో ఉన్న మొత్తం సబ్‌స్టేషన్లు, ఫీడర్ల సంఖ్య ఎంత?

జిల్లాలో మొత్తం 139 సబ్‌స్టేషన్‌లు ఉన్నాయి. 132/33 కేవీ స్టేషన్‌లు 12 ఉన్నాయి. ఇండోర్ సబ్ స్టేషన్ ఒకటి ఉన్నది. 33 కేవీ ఫీడర్లు 65 వరకు ఉన్నాయి. మొత్తం ట్రాన్స్‌ఫార్మర్లు 25 వేలు ఉన్నాయి.

సాగుకు 24 గంటల సరఫరా దృష్ట్యా రైతులకు ఇచ్చే సూచనలు ?

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ఉన్నందువల్ల వారు మొదటగా ఆటోమెటిక్ స్టార్టర్‌లను ఉపయోగించుకోకూడదు. వారి వారి పంటలకు అవసరమున్నంత మేరకే నీటి వినియోగం నిమిత్తం విద్యుత్‌ను వాడుకోవాలి. విద్యుత్‌ను వృథా చేయరాదు.

సంస్కృతి

- ఏడేళ్లుగా భక్తిగీతాలు, భజన కార్యాక్రమాల
- ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తున్న తిరుమల తిరుపతి భజన మండలి
- ఏదాదికి రెండుసార్లు తిరుపతిలో అఖండ హరినామ సంకీర్తనతో ప్రదర్శన
- రెండు నెలలకోసారి భద్రాచలం రాములోరి చెంత భజన
- పలు పోటీల్లో పాల్గొన్న బృంద సభ్యులు
- రాష్ట్ర స్థాయిలో సాధించిన బహుమతులు కైవసం



భజన మండల పోటీల్లో పాల్గొన్న తిరుమల తిరుపతి భజన మండలి సభ్యులు (ఫైల్)

వేడుకుందామా..!

హుస్నాబాద్ : భజన గీతాలతో మన సంస్కృతి సంప్రదాయాలను చాటిచెబుతున్నారు హుస్నాబాద్ పట్టణానికి చెందిన తిరుమల తిరుపతి భజన మండలి సభ్యులు. తమ ప్రదర్శనలతో ఈ ప్రాంతానికి వన్నె తెస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రల్లో ఈ భజన మండలి ఆధ్వర్యంలో వందలాది ప్రదర్శనలు ఇచ్చారు.ఇంతే కాదు భజన పోటీల్లో తమ ప్రతిభను కనబర్చి బహుమతులను సాధిస్తూ ప్రముఖుల మన్ననలను పొందుతున్నారు. ముఖ్యంగా ఆలయాల్లో భక్తి గీతాలతో భజనలు చేస్తూ ఆధ్యాత్మికత చింతనను పెంపొందిస్తున్నారు. భజనతో భగవన్నామ స్మరణ చేస్తే మనస్సు ఉల్లాసంగా ఉండటమే కాకుండా ఎంతో పుణ్యం దక్కుతుందని పేర్కొంటున్నారు భజన బృందం సభ్యులు.

2010 సంవత్సరంలో హుస్నాబాద్ పట్టణంలో తిరుమల తిరుపతి భజన మండలిని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి నిత్య సాధన చేస్తూ రాష్ట్రస్థాయిల్లో మంచి భజన మండలిగా గుర్తింపు తెచ్చుకున్నారు. డోలక్, కంజర, తాళాలు, గజ్జెలు, హార్మోనియం వాయిద్యాలతో లయబద్ధంగా కీర్తనలు పాడుతూ ప్రజల నుంచి ప్రశంసలు పొందుతున్నారు. వినాయక నవరాత్రోత్సవాలు, దేవి నవరాత్రోత్సవాలు, సత్యనారాయణ వ్రత పూజలు, ఆలయాల్లో భక్తి కార్యక్రమాలు, సంతాప సభలు వంటి కార్యక్రమాల్లో భజన ప్రదర్శనలు ఇస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించే అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమానికి ఆలయ అధికారుల ఆహ్వానం మేరకు సంవత్సరంలో రెండుసార్లు భజన సంకీర్తన ప్రదర్శనలు ఇస్తున్నారు. భద్రాచల రాములవారి ఆలయంలో రెండు నెలలకోసారి భజనలు చేసి వస్తున్నారు. యాదాద్రి లక్ష్మీనరసింహ ఆలయంలో ప్రదర్శనలు ఇచ్చామని మండలి సభ్యులు తెలిపారు. ప్రతి సోమవారమూ హుస్నాబాద్ పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయంలో, ప్రతి శనివారమూ పార్థసారధి గీత మందిరంలో భజనలతో నిత్య సాధన చేస్తుంటారు.

18 మంది భజన మండలి సభ్యులు

తిరుమల తిరుపతి భజన మండలిలో 18 మంది సభ్యులున్నారు. మండలికి అధ్యక్షుడిగా బొద్దుల శ్రావణ్‌కుమార్, కార్యదర్శిగా శ్రీమంతుల నరేంద్రచారి, ఉపాధ్యక్షుడిగా బొద్దుల లింగయ్య, సభ్యులుగా పొదిల వెంకటేశం, కొత్తపల్లి రాజేందర్, నన్నె కిషన్, సంఘ రాజశేఖర్, కట్టోజు శ్రీనివాస చారి, మోర శ్రీహరి, కన్నోజు చొక్కాచారి, ధర్మపురి శ్రీకాంత్, కనపర్తి సత్యనారాయణ, శ్రీమంతుల రాజు, బోగ మహేశ్వర్, చిలుక రమేష్, మ్యాన కనుకయ్య, శివకుమార్‌లున్నారు.


భజన చేస్తున్న తిరుమల తిరుపతి భజన మండలి సభ్యులు (ఫైల్)

భజన కళను కాపాడుకునేందుకే




అంతరించి పోతున్న భజన కళను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఏడు సంవత్సరాల క్రితం ఈ భజన మండలిని ఏర్పాటు చేశాం. నిత్యం సాధన చేస్తూ వందలాది ప్రదర్శనలు ఇచ్చాం. డబ్బుల కోసం కాకుండా భగవన్నామస్మరణకు ఈ కళ ఎంతో దోహదం చేస్తుంది. భజన అంటే వృద్ధులే ఉంటారని అంటారు. కానీ మా భజన మండలిలో చాలా మంది యువకులే ఉన్నారు. ఒక గంట భజన చేస్తే మనస్సు ఆనందంగా ఉంటుంది. ఈ కళకు ప్రభుత్వం చేయూతను అందించాలని కోరుతున్నాం.

- బొద్దుల శ్రావణ్‌కుమార్,
భజన మండలి అధ్యక్షుడు,హుస్నాబాద్

పీఎఫ్ కార్యాలయానికి శాశ్వత భవనం నిర్మించాలి

ఉద్యోగపర్వం

● ఏఐసీటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాష్‌రావు



పటాన్‌చెరు : జిల్లాకు చెందిన లక్షలాది కార్మికులకు ఉపయోగపడుతున్న పటాన్‌చెరు పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయానికి పక్కా భవనం నిర్మించాలి. రెండున్నర దశాబ్దాలుగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న పీఎఫ్ కార్యాలయానికి శాశ్వత భవనాన్ని నిర్మించడంలో ప్రభుత్వాలు దారుణంగా విఫలమయ్యాయి. గతంలో అమీన్‌పూర్‌లో స్థలం కేటాయించామని ప్రకటించినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. పటాన్‌చెరులో అద్దెభవనంలో కొనసాగుతున్నా ఎప్పుడు ఖాళీ చేయాల్సి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. గతంలో భవన యజమాని అగ్రిమెంట్ పూర్తి కాగానే ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తే బర్కత్‌పురాలోని ప్రధాన కార్యాలయానికి తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అనేక పోరాటాలు చేసి పీఎఫ్ కార్యాలయం తరలివెళ్లకుండా అడ్డుకున్నాం. ప్రస్తుత ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకుని పక్కా భవనాన్ని ఇక్కడే శాశ్వతంగా నిర్మించి ఇస్తే కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

భక్తుల కోర్కెలు తీర్చే లక్ష్మీనారాయణుడు

భక్తి




కొండాపూర్ : అతి పురాతనమైన ఆలయం కొండాపూర్ మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలోని లక్ష్మీనారాయణుడి దేవాలయం. ఈ ఆలయాన్ని గ్రామస్థులు ఏకమై పునర్నిర్మించారు. భక్తిశ్రద్ధలతో లక్ష్మీనారాయణ స్వామిని కొలిస్తే కోరిన కోర్కెలను త్వరగా నెరవేరతాయని భక్తుల నమ్మకం. లక్ష్మీనారాయణ స్వామి ఆలయం అత్యంత శ్రేష్ఠమైన ఆలయం. ప్రతి రోజూ ఆలయ ప్రాంగణమంతా గోవిందనామ స్మరణతో మార్మోగుతుంది. ఇటీవలే ఈ ఆలయం పునర్నిర్మాణం చేపట్టిన తర్వాత వేద బ్రాహ్మణులతో లక్ష్మీనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన అత్యంత వైభోవోపేతంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతి రోజూ స్వామివారికి ధూప దీప నైవేద్యం సమర్పిస్తూ ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. ఆలయానికి గ్రామస్థులే కాకుండా జిల్లా సరిహద్దుల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తున్నారు.

ఆరోగ్య కార్యకర్తగా పనిచేస్తున్నా..

• రోగుల పట్ల ప్రేమగా వ్యవహరించండి • భారీ నీటిపారుదల శాఖా మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట కల్చరల్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు జరిపించుకోవాలని, ఆసుపత్రిలో కల్పిస్తున్న సదుపాయాలపై, వైద్యులు చేస్తున్న కృషిపై ప్రతి కార్యక్రమంలో వివరిస్తూ తాను ఆరోగ్య కార్యకర్తగా పనిచేస్తున్నాని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేటలోని ఎంసీహెచ్‌లో జూలైలో 501 ప్రసవాలు జరుగుటకు కృషి చేసిన వైద్యులను మంత్రి అభినందించి మాట్లాడారు. సిద్దిపేట ఎంసీహెచ్ ఏర్పడి 17 సంవత్సరాలు అవుతున్నా అధిక సంఖ్యలో ప్రసవాలు ఇంకా జరగలేదన్నారు. నేడు ప్రభుత్వ ఆసుపత్రుల వైపు ప్రజలు చూడడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉన్నతాధికారులు సైతం వారి కుటుంబ సభ్యుల ప్రసవాలను జరిపిస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తిత వైద్యులు మరింత ముందుకెళ్లాలని, రాష్ట్ర స్థాయిలోనే సిద్దిపేటను ఆరోగ్య జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కాగా, ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చొరవ తీసుకోవాలని, దానికి ప్రజలకు అవగాహన కల్పించేలా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు కృషి చేయాలన్నారు. సిజేరియన్ చేయడం వల్ల కలిగే ఇబ్బందులను వివరించాలని సూచించారు. రోగుల పట్ల సిబ్బంది ప్రేమగా వ్యవహరించాలన్నారు. కఠినంగా వ్యవహరిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. సిబ్బందిపై పని ఒత్తిడి వాస్తవమేనని త్వరలోనే తగినంత సంఖ్యలో సిబ్బందిని నియమిస్తామని ఆయన చెప్పారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయనన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షణ చూస్తున్న నాగరాజును మంత్రి సన్మానించారు. కాగా, శుక్రవారం వెలువడిన టెట్ ఫలితాల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్సీ నోటిఫికేషన్ ప్రభుత్వం త్వరలోనే నిర్వహిస్తుందన్నారు.


నాగరాజును సన్మానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

మాటల మంత్రి కాదు చేతల మంత్రి

ఎంసీహెచ్‌లో ఇన్ని ప్రసవాలు జరగటానికి మంత్రి సహకారంతో ఏర్పాటుచేసిన సదుపాయాలు, కేసీఆర్ కిట్ల ప్రభావమేనని డాక్టర్ లక్ష్మి అన్నారు. మంత్రి హరీశ్‌రావు మాటల మంత్రి కాదని, చేతల మంత్రి అని ఆమె కొనియాడారు. సిద్దిపేటను ఆరోగ్య జిల్లాగా మార్చేందుకు మంత్రి స్ఫూర్తితో ముందుకెళ్తామని ఆమె అన్నారు. సిబ్బంది కొరతతో ముగ్గురు చేయాల్సిన పనిని ఒక్కరిపైనే పడినా తమ బాధ్యతను నెరవేర్చామన్నారు.

పెళ్లికి ఎంత ఖర్చు చేశారు?: మంత్రి

సిద్దిపేట కల్చరర్: ఎంసీహెచ్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు 68 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులను అందిస్తున్న సమయంలో "పెళ్లికి ఎంత ఖర్చు చేశావు? అల్లుడేం చేస్తాడు? బిడ్డను ఏ ఊరికి చ్చావ?"ని ఆడపిల్లల తల్లులను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. ఆనందంతో వారు మంత్రికి సమాధానమిచ్చారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, ఆర్డీవో ముత్యంరెడ్డి, కౌన్సిలర్లు దీప్తి, గ్యాదరి రవీందర్, నాయకులు ఆనంద్, శ్రీకాంత్‌గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ సారయ్య, ఎంపీపీలు యాదయ్య, శ్రీకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సోంరెడ్డి, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న మంత్రి

పొన్నం దీక్షకు మద్దతుగా
హుస్నాబాద్‌లో భారీ ర్యాలీ

పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, వివిధ కళాశాలల విద్యార్థులు

హుస్నాబాద్ టౌన్ : కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపడుతున్న ఆమరణ నిరాహారదీక్షకు మద్దతుగా శుక్రవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి మాట్లాడుతూ.. 2014 ఎన్నికల ప్రచారంలో సీఎం ఇచ్చిన మెడికల్ కళాశాల హామీని నిలబెట్టుకోలేదని అందుకే మాజీ ఎంపీ దీక్ష చేపడుతున్నారని తెలిపారు. దీక్షకు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థిలోకం మద్దతు పలకాలని కోరారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకలా ఉండి ఉద్యమాన్ని నడిపించిన కరీంనగర్ జిల్లావాసులకు వెంటనే మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మంజూరైన హార్టికల్చర్ యూనివర్సిటీ గజ్వేల్‌కు తరలించారని లెదర్‌పార్క్‌ను ఘన్‌పూర్‌కు, టెక్స్‌టైల్ జోన్‌ను, సైనిక్‌స్కూల్‌ను వరంగల్‌కు, ఐటీపార్క్‌ను ఖమ్మం తరలించుకుపోయారని ఆయన ఆరోపించారు. ర్యాలీలో పార్టీ మండలాధ్యక్షుడు ఆకుల వెంకట్, సింగిల్‌విండో అధ్యక్షుడు బొలిశెట్టి శివయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల సంజీవరెడ్డి. టౌన్ అధ్యక్షుడు గుర్రాల లింగారెడ్డి, డీసీసీ కార్యదర్శి కోమటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి అక్కుశ్రీనివాస్, మండల అధ్యక్షుడు వాల నవీన్, పచ్చిమట్ల సంపత్, బొల్లి శ్రీనివాస్, బంక చందు, ఎదులపురం విద్యాసాగర్, హరీష్ ఇంతియాజ్,వాసు,శ్రీకాంత్ తదితరులున్నారు.

వడ్డెపల్లి రైస్‌మిల్‌లో విజిలెన్స్ తనిఖీలు

• 49క్వింటాళ్ల బియ్యం, 82క్వింటాళ్ల నూకలు స్వాధీనం


రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

గజ్వేల్అర్బన్/రాయపోల్: రాయపోల్ మండలం వడ్డెపల్లి గ్రామంలోని రైస్ మిల్‌లో విజిలెన్స్ అధికారులు గురువారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. రైస్‌మిల్‌లో రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేస్తున్నారనే సమాచరంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్‌పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 49క్వింటాళ్ల రేషన్ బియ్యం, 82క్వింటాళ్ల నూకలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు లక్షా 80వేల రూపాయలు ఉంటుందని అధికారులు తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వీరభద్ర రైస్‌మిల్‌ను సీజ్ చేసి, యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్న 6లక్షల విలువైన మూడు వాహనాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలో డీసీడీవోలు ఉపేందర్, సంతోష్, విజిలెన్స్‌ల సీఐలు బాల్‌రెడ్డి, వినాయక్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ ఏఎస్‌వో రాజేశ్‌కుమార్, రాయపోల్ తహసీల్దార్ కిషన్ సింగ్‌లు ఉన్నారు.

జాతీయ సదస్సుకు సిద్దిపేట అధ్యాపకురాలు


నిర్మలాదేవి

సిద్దిపేట కల్చరల్: కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ, భారతీయ భాషాధ్యయన సంస్థ, వేముపల్లి కోదండ రామయ్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఏపీలోని గన్నవరంలో ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహించే జాతీయ సదస్సుకు సిద్దిపేట డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు నందిగామ నిర్మలాదేవి ఎంపికయ్యారు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు ఆమెను అభినందించారు. ఈ సదస్సులో మైనార్టీ కవిత్వం అనే అంశంపై ఆమె పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నట్లు వారు తెలిపారు. ఎంపిక చేసిన పరిశోధన పత్రాలను పుస్తకంగా ముద్రిస్తున్నారని, దానిలో ఆమె పరిశోధనా పత్రం కూడా ఉండడం ఆనందంగా ఉందన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురికి జైలు

దుబ్బాక: దుబ్బాకలో గురువారం మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆరుగురికి జైలు శిక్ష, ఒకరికి రూ. 25వందల జరిమానాను మెదక్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి విధించినట్లు దుబ్బాక ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు. గురువారం రాత్రి స్థానిక తెలంగాణ విగ్రహం వద్ద డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడపటం నేరమని ఆయన అన్నారు. దీనివల్ల విలువైన ప్రాణనష్టం వాటిల్లడంతోపాటు ఎదుటివారి ప్రాణాలను హరించినవారవుతారన్నారు.

యువకుడి ఆత్మహత్య

రాయికోడ్: మండల పరిధిలోని నలంపల్లి గ్రామానికి చెందిన దూదేకుల సోఫీ(24) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ విశ్వనాథ్ తెలిపారు. సోఫీ భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

గొల్లకుర్మల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

• దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి

గజ్వేల్అర్బన్/రాయపోల్: గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లోని మహ్మద్‌షాపూర్, తిర్మలాపూర్, రాంసాగర్, వడ్డెపల్లి, టెంకంపేట గ్రామాల్లో శుక్రవారం రాయితీపై గొర్రెలను ఆయన పంపిణిచేశారు. అనంతరం హరితహారం-3లో భాగంగా మొక్కలను నాటి మాట్లాడారు. దేశంలోని రాష్ట్రాలకు నిదర్శంనంగా తెలంగాణను సీఎం కేసీఆర్ అభివృది పరుస్తున్నారన్నారు. అందులో భాగంగానే గొల్లకుర్మలకు సబ్సిడీపై గొర్రెలను పంపిణి చేస్తున్నారన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగమ్మ, ఏఎంసీ చైర్మన్ రణం జ్యోతి, జడ్పీటీసీ సరువుగారి వీరమణిభూపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు వేణు, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గొర్రెలను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

డ్రైవర్ అజాగ్రత్తతో కార్మికుడి మృతి?

• పీఆర్‌జీ కంపెనీ ఎదుట కార్మికుల ధర్నా

చిన్నకోడూరు: చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామ శివారులోని పీఆర్‌జీ కంపెనీలో పని చేస్తున్న అబ్దుల్ అన్సరి అనే కార్మికుడిని శుక్రవారం టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడిపి ఢీకొట్టడంతో మృతి చెందాడు. డ్రైవర్ నిర్లక్ష్యమే అన్సరి చావుకు కారణమని ఆరోపిస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ పీఆర్‌జీ కంపెనీ ఎదుట తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, వ్యవస్థాపక అధ్యక్షుడు కేసరి ప్రభాకర్‌ల అధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. అన్సరి నిద్రపోతున్న సమయంలో డ్రైవర్ అజాగ్రత్తగా టిప్పర్ నడిపి ఢీకొట్టడంతో ఆయన అక్కడిక్కడే మృతి చెందాడన్నారు. అన్సారి కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కాగా, టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిన్నకోడూరు ఎస్ఐ అశోక్ తెలిపారు.


కంపెనీ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

కేసీఆర్, కేటీఆర్

సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి వారికి సమయం లేదా ?
- కేటీఆర్ రాజీనామా చేయాలి
- ఇసుక దందాలకు తొత్తులుగా మారిన టీఆర్ఎస్ నాయకులు
- తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ మండిపాటు



విలేకరులతో మాట్లాడుతున్న రమణ, మోత్కుపల్లి నర్సింహులు తదితరులు

సిద్ధిపేట అర్బన్ : నేరెళ్ల ఘటనలో సిరిసిల్ల ప్రజలకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ అన్నారు. చలో నేరెళ్ల కార్యక్రమానికి బయలు దేరిన ఆయన శుక్రవారం సిద్దిపేటలోని రంగధాంపల్లి చౌరస్తాలో తెలంగాణ అమరవీరుల స్థూపానికి టీటీడీపీ వర్కింగ్ ప్రెస్‌డెంట్ రేవంత్‌రెడ్డి, టీటీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు మోత్కుపల్లి నర్సింలు, జాతీయ టీడీపీ నాయకుడు పెద్దిరెడ్డితో కలిసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నేరెళ్ల ఘటన జరిగి ఇన్ని రోజులు కావస్తున్నా బాధితులను పరామర్శించే సమయం లేని కేటీఆర్ వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక దందాలకు టీఆర్ఎస్ నాయకులు తొత్తులుగా మారిపోయారన్నారు. కేటీఆర్ సొంత నియోజకవర్గంలో దళితులపై జరిగిన ఘటనకు స్పందించి వారిని కలవడానికి ఎందుకు వెళ్లలేదన్నారు. నేరెళ్ల ఘటనలో పేద ప్రజలపై కేసులు ఎత్తి వేసి నష్ట పరిహారం ఇప్పించాలన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లు సిరిసిల్ల , నేరెళ్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. పేద ప్రజలకు టీడీపీ ఎపుడు అండగా ఉంటుందన్నారు. ఇష్టానుసారంగా ఇసుక దందాలు చేస్తూ ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. కేటీఆర్ స్వయంగా ప్రాతినిద్యం వహిస్తున్న సిరిసిల్లలో ఇసుక దందా జోరుగా సాగుతుంటే అడ్డుకోకుండా పేద ప్రజలను జైళ్లో పెట్టించి కొట్టించడంలో ఆంతర్యమేమిటన్నారు. ఇసుక కాంట్రాక్ట్‌లు కేసీఆర్ బంధువులకు ఇచ్చుకుంటూ హుందాగా దందాను నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలనకు చరమగీతం పాడి టీఆర్ఎస్ పాలనను అంతమొందించడానికి పేద ప్రజలకు ఎపుడు టీడీపీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దరిపల్లి చంద్రం, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దరిపల్లి శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షుడు గడీల శ్రీను, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తాటికొండ రమేశ్, టీడీపీ నాయకులు గట్టు శ్రీను, మల్లేశం, దేవరాజ్, ఉమేశ్, భరత్, బాలకృష్ణ పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షిస్తాం: కలెక్టర్

- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గ్రామానికో హరిత సైనికుడు
- నేటి నుంచి గ్రామ హరిత సైనికులకు క్షేత్రస్థాయి శిక్షణ
- 15రోజుల్లో హరిత సైనికులకు డ్రెస్సులు, సైకిళ్లు అందజేస్తాం
- వందశాతం మొక్కలను సంరక్షిస్తే నగదు ప్రోత్సాహకాలు
- జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి



గ్రామ హరిత సైనికుల శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి

గజ్వేల్‌అర్బన్: సిద్దిపేట జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడో విడత హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షిస్తామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ పారుపాటి వెంకట్రాంరెడ్డి అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో నియమించిన గ్రామ హరిత సైనికులకు, ట్రాక్టర్ డ్రైవర్లకు మొక్కల సంరక్షణకై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం గజ్వేల్ సాయిరాం గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి హాజరై గ్రామ హరిత సైనికులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను కాపాడేందుకు గ్రామ హరిత సైనికులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ట్రాక్టర్ డ్రైవర్లు వారికి నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా నీటిని సరఫరా చేయాలన్నారు. ఎక్కడా లేని విధంగా గ్రామానికో హరిత సైనికున్ని నియమించి వారికి దుస్తులు, బ్యాడ్జీలు, హరిత సైకిల్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. 15రోజుల్లో ప్రతి గ్రామ హరిత సైనికునికి దుస్తులు, సైకిళ్లు అందజేస్తామన్నారు. గ్రామ హరిత సైనికుడు, ట్రాక్టర్ డ్రైవర్లకు ఈ నెల 5నుంచి క్షేత్ర స్థాయి శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుతరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కోట్లాది రూపాయల ఖర్చుతో చేపట్టిన ఈ హరితహారం కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా చేరి విజయవంతం చేయాలన్నారు. వందశాతం మొక్కలను సంరక్షించిన గ్రామ హరిత సైనికులకు నగదు ప్రోత్సహకాలను అందజేసామన్నారు. సిద్దిపేట జిల్లాకు ఆకుపచ్చ శోభ తీసుకురావడమే తమ లక్ష్యమని కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు, ఎంపీడీవోలు దామోదర్‌రెడ్డి, పట్టాభిరామారావు, దిలీప్‌కుమార్, ఏవో ప్రవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మొక్కల సంరక్షణకు హరిత సైనికుల ఎంపిక

- జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌బాబు



హరిత సైనికులను ఎంపిక చేస్తున్న అధికారి

హుస్నాబాద్ : మొక్కల సంరక్షణ కోసం ప్రతి గ్రామంలో హరిత సైనికులను ఎంపిక చేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో డివిజన్ స్థాయి హరిత సైనికుల ఎంపిక కార్యక్రమానికి హాజరైన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గజ్వేల్‌లో హరిత సైనికుల ఎంపిక పూర్తయిందని, సిద్దిపేటలో ఎంపిక చేయాల్సి ఉందని పేర్కొన్నారు.వీరికి వేతనం చెల్లిస్తారన్నారు. మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీరు పోసే వారికి కూడ శిక్షణ ఉంటుందని తెలిపారు. ఒక్కో ట్యాంకర్‌కు రూ.482 చెల్లిస్తారన్నారు. 400 మొక్కలకు ఒక ట్యాంకర్ నీటిని పోయాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో 60లక్షల మొక్కలు నాటాడం జరిగిందని తెలిపారు.రహదారుల్లో వెయ్యి కిలో మీటర్ల వరకు ఐదు లక్షల మొక్కలు నాటామని, ఐదు లక్షల ట్రీ గ్రార్డులు వస్తున్నాయన్నారు. వీటి ఎదుగుదలకు 25వేల బస్తాల ఎరువులు పంపిణీ జరిగిందని చెప్పారు. హరిత హారం కోసం కలెక్టర్ జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారని,ఇందులో 10 మంది పని చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో శంకర్‌కుమార్, తహసీల్దార్లు వాణి, రంచంద్రం,శ్రీనివాసరావు,నరేందర్ ఎంపిడిఓ అశోక్ రెడ్డి, హుస్నాబాద్, అక్కన్నపేట, మద్దూర్, బెజ్జంకి, కోహెడ మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులపై సీఎం వ్యాఖ్యలు

ఉపసంహరించుకోవాలి

- టీ మాస్ ఫోరం ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీ మాస్ ఫోరం నాయకులు

సిద్ధిపేట అర్బన్ : ముఖ్యమంత్రి కేసీఆర్ కమ్యూనిస్టులపై టీ మాస్ ఫోరం చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టీ మాస్ ఫోరం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా టీ మాస్ ఫోరం జిల్లా నాయకులు రేవంత్ మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతి పక్షాలపై విరుచుకపడటం సరికాదన్నారు. సమస్యలుంటే వెంటనే ప్రజలు రోడ్డు మీదకు వచ్చి పోరాటం చేస్తారు కాని ఊరికే చేయరనే విషయం సీఎం గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యమ సమయంలో ఇంతటి నిర్బంధం అనాటి ప్రభుత్వాలు విధించి ఉంటే తెలంగాణ వచ్చేదా అన్నారు. దళితులపై పెరుగుతున్న దాడులను ఆపాలన్నారు. మీడియాపై పోలీసులు తీరు మార్చుకోవాలనారు. పోలీసులను అడ్డు పెట్టుకొని పాలన చేస్తే భవిష్యత్తులో ప్రజలను కాకుండా పోలీసులనే ఓట్లు అడగాలన్నారు. కార్యక్రమంలో టీ మాస్ ఫోరం నాయకులు శశిధర్, హేమలత, రాజు, మధు, భాస్కర్, రాఘవులు, కిట్టు, నర్సింలు, వెంకటేశం, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్ విధానాలను

అపహాస్యం చేయొద్దు

- టీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజులు

గజ్వేల్‌అర్బన్: ఉపాధ్యాయుల బదిలీలకై కౌన్సెలింగ్ విధానాలను అపహాస్యం చేయొద్దని టీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులు ప్రభుత్వాన్ని కోరారు. గజ్వేల్ పట్టణంలోని టీటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జోనల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలకై కౌన్సెలింగ్ లేన ప్పుడు సాధారణ ఉపాధ్యాయుడు కోరుకున్న స్థానానికి వెళ్లడం అందని ద్రాక్షలా ఉండేదన్నారు. రాజకీయ నాయకుల పలుకుబడి, అధికారుల అండదండలు, తప్పుడు ప్రభావం నుంచి బదిలీల ప్రక్రియను కాపాడడానికి ఉపాధ్యాయ సంఘాల పోరాటాల ఫలితంగా కౌన్సిలింగ్ విధానం అమలులోకి వచ్చిందన్నారు. రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్‌లో అక్రమ బదిలీలకు బాధ్యుడైన నాటి అధికార పార్టీకి చెందిన ఛైర్మన్‌పై పోరాడి ఏపీటీఎఫ్ ద్వారా సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, కమిటీ సిఫారసుల మేరకు బదిలీలపై కౌన్సిలింగ్ విధానం రూపొందించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత జరిగిన బదిలీల్లో విద్యాధికారులు అధికార పార్టీ నాయకులకు తలొగ్గి అక్రమాలకు పాల్పడంతో మెదక్, వరంగల్ డీఈవోలకు స్థాన చలనం జరిగిందన్నారు. అనంతరం నాలుగు సంవత్సరాలు దగ్గరపడుతున్నా ఉపాధ్యాయ బదిలీల్లో నూతన జిల్లాలను సాకుగా చూపి ప్రభుత్వం మరింత జాప్యం చేస్తుందన్నారు. ప్రస్తుత సంవత్సరం అయినా బదిలీలు జరుగుతాయని ఆశలో ఉన్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ ప్రత్యక్ష బదిలీ విధానం మరింత ఆందోళనకు గురిచేస్తుందన్నారు.

ఉద్యమ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా పాలన నిర్వహిస్తూ బదిలీలు చేయకుండా సెక్రటేరియట్ ద్వారా బదిలీలు చేయడం శోచనీయమన్నారు. ఉమ్మడి జిల్లాల ప్రతిపాదికన బదిలీలు చేపట్టాలని కోరారు. ఆయనవెంట టీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహారావు, జె. శ్రీనివాస్, జలందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


హజ్ యాత్రికులను సన్మానించిన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

ప్రతి ఏటా సొంత ఖర్చులతో
ఐదుగురిని ఉమ్రాకు పంపిస్తా

- ఏడాదిలోపు సిద్దిపేటలో హజ్ భవనం నిర్మిస్తాం
- హజ్‌యాత్రకు వెళ్లే హాజీలను సన్మానించిన మంత్రి

సిద్ది పేట రూరల్ : సిద్దిపేట ముస్లింలను ప్రతి ఏటా తన సొంత ఖర్చులతో ఐదుగురిని ఉమ్రాకు పంపిస్తానని భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేటలోని నాయబీ భవనంలో హజ్‌సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హజ్ యాత్రకు వెళ్లే హాజీల సన్మాన కార్యక్రమానికి మంత్రి హాజరై యాత్రికులను పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సిద్దిపేట నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారిని సన్మానించే ఆనవాయితీ కొనసాగించడం సంతోషకరమన్నారు. మిల్లతే ఇస్లామియా తరుపున ఉమ్రాకు వెళ్లే ఐదుగురు పేద ముస్లింలకు ఖర్చులు భరిస్తానని వెల్లడించారు. పట్టణంలోని 600 మంది పేద ముస్లింమహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశామని, మరో 300మందిని గుర్తించమన్నారు. వారికి కూడా త్వరలోనే పంపిణీ చేస్తామని చెపాపరు. వచ్చే ఏడాది హజ్ యాత్రికుల సన్మానసభ స్థానికంగా నిర్మించే హజ్ భవన్‌లోనే నిర్వహించకుందమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ రాజనర్సు, వైస్ చైర్మన్ అక్తర్ పటేల్, హజ్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏఈ పని తీరుపై ఆరా తీసిన మంత్రి

సిద్ది పేట రూరల్ : సిద్దిపేట మండలంలో ఆర్‌అండ్‌బీ ఏఈ పని తీరుపై 'ఆంధ్రజ్యోతి'లో 'బిల్లు కావాలంటే పర్సంటేజీ ఇవ్వాల్సిందే' అనే వార్త కథనం ప్రచురితమైంది. ఈ విషయమై మంత్రి హరీశ్‌రావు మండలంలోని ముఖ్యనాయకులతో చర్చించి ఏఈ పని తీరుపై ఆరా తీసినట్టు సమాచారం. సంబధిత అధికారులపై ఆగ్రహంవ్యక్తం చేసినట్టు తెలిసింది. పనులు నిర్వహించిన సదరు సర్పంచ్‌కి పూర్తి బిల్లు ఇప్పించాలని మంత్రి ఉన్నతాధికారులను ఆదేశించినట్లు సమాచారం.

అమ్మకానికి 'రాజీవ్ స్వగృహ' రెడీ

- 10న వెబ్‌సైట్ ప్రారంభం
- ఆ వెంటనే బుకింగ్ ప్రక్రియ షురూ
- రూ. 10 వేలు చెల్లిస్తే ఫ్లాట్ రిజర్వ్
- 15 రోజుల్లోగా ఫ్లాట్ విలువలో 25% కట్టాలి

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల అమ్మకానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను ఈ నెల 10వ తేదీన సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించనున్నారు. రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను ఆన్‌లైన్‌లో ఓపెన్ బుకింగ్ ద్వారా విక్రయించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిన విషయం విదితమే. తొలి దశలో భాగంగా బండ్లగూడ, పోచారంలోని ఫ్లాట్లను విక్రయించనున్నారు. బండ్లగూడలో 2,245 ఫ్లాట్లు, పోచారంలో 1,474 ఫ్లాట్లు ఉన్నాయి. బండ్లగూడలోని ఫ్లాట్లలో నిర్మాణం పూర్తైన వాటికి చదరపుటడుగుకు రూ. 1,900 చొప్పున, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్లను రూ. 1,700 చొప్పున, 'రాజీవ్ స్వగృహ' పోచారంలోని ఫ్లాట్లను చదరపుటడుగుకు రూ. 1,700, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్లను రూ. 1,500 చొప్పున విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక 10వ తేదీనుంచి ఫ్లాట్ల బుకింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఫ్లాట్లను బుక్ చేసుకునే ఉద్యోగులు ముందుగా రూ. 10 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఆ ఫ్లాట్ సంబంధిత ఉద్యోగి పేరుమీద రిజర్వ్ అవుతుంది. తర్వాత ఆ ఫ్లాటు విలువలో 25 శాతాన్ని 15 రోజుల్లోగా, 50 శాతాన్ని నెల రోజుల్లోగా, మిగిలిన 25 శాతాన్ని రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాల్సి ఉంటుంది. ఇక వాహన పార్కింగ్ స్థలం కోసం అదనంగా చెల్లించాలి. ఏ స్థాయి ఉద్యోగి అయినా కూడా ఫ్లాట్లను కొనుగోలు చేయొచ్చు. '010' పద్దు ద్వారా వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు మాత్రం రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను కొనుగోలు చేసేందుకు అవకాశం లేదు. కాగా వార్షికాదాయం రూ. 6 లక్షల లోపు ఉన్న ఉద్యోగులు.. 600 చదరపుటడుగుల ఫ్లాట్లను కొనుగోలు చేయాలనుకుంటే.. వారికి వడ్డీ లేని రుణం అందుతుంది. ఈ వడ్డీని కేంద్రం భరిస్తుంది. రుణం కింద... ఉద్యోగికి అతని 60 నెలల మూల వేతనానికి సరిపోను మొత్తాన్ని బ్యాంకులు అందిస్తాయి. రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బును టీఎస్‌ఆర్‌ఎస్‌సీ అప్పులను ప్రభుత్వం తీర్చనుంది.

దేశంలోనే నంబర్‌వన్

- హరీశ్ క్రమశిక్షణతోనే జిల్లాకు ఈ గుర్తింపు
- ఎక్కడున్నా ఇక్కడి ప్రజలే ఆయన ఆలోచన
- డబుల్ ఇళ్లను ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్ది పేట: అభివృద్ధి విషయంలో ఎలాంటి ప్రయోగాలు చేయాలన్నా, వాటిని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నా ఒక్క హరీశ్‌రావుకే సాధ్యమని రాష్ట్ర గృహనిర్మాణ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కితాబునిచ్చారు. దేశంలోనే నంబర్‌వన్ జిల్లాగా త్వరలోనే గుర్తింపు దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనంతటికీ హరీశ్‌రావు సంకల్పం, పట్టుదలే కారణమన్నారు. ఏం చూడాలన్నా, ఏం చేయాలన్నా సిద్దిపేటకు రావాల్సిందేనని అన్నారు. ఈఘనత హరీశ్‌రావు క్రమశిక్షణతోనే సాధ్యమైందని చెప్పారు.

చిన్నకోడూరు మండలం పిట్టలవాడలో 20 డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. అదే విధంగా సిద్దిపేట శివారులోని నర్సాపూర్‌లో నిర్మిస్తున్న 2వేల డబుల్ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యమంతో పాటు అభివృద్ధిలోనూ సిద్దిపేట జిల్లాను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడున్నా, ఏకార్యక్రమంలో పాల్గొన్నా సిద్దిపేట ప్రజల గురించే ఆలోచిస్తారని చెప్పారు. దేవాదాయశాఖ పరంగా, గృహనిర్మాణశాఖ పరంగా తమకు నిధులు, సౌకర్యాలు కావాలని ప్రతిరోజు అడుగుతారని ఇంద్రకరణ్‌రెడ్డి గుర్తుచేశారు. హరీశ్ ఉత్సాహానికి కారణంగా ఇక్కడి ప్రజల చైతన్యమేనన్నారు. మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టులతో సిద్దిపేట జిల్లా పచ్చని తోరణంలా మారుతుందన్నారు.పిట్టలవాడ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా డబుల్ ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు.


గృహప్రవేశాల కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి

మళ్లీమళ్లీ పిట్టలవాడకు వస్తాను : మంత్రి హరీశ

పిట్టలవాడలో నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని, ఎవరైనా అమ్ముకోవాలని ప్రయత్నిస్తే జైలుకు వెళ్తారని మంత్రి హరీశ్‌రావు సూచించారు. కులవృత్తి ఉన్నప్పటికీ జీవనశైలిలో మార్పు రావాలని, పిల్లలను చదివించాలని, ఇళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తనకు వీలు చిక్కినప్పుడల్లా పిట్టలవాడకు వస్తానని పేర్కొన్నారు. పిట్టలవాడ స్ఫూర్తితోనే సిద్దిపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో డబుల్ ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి ప్రకటించారు. దసరాలోపు అన్ని గ్రామాల్లో పండుగలు జరుగుతాయన్నారు. డబుల్ ఇళ్ల పథకం పారదర్శకంగా కొనసాగుతుందనడానికి పిట్టలవాడే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారూక్‌హుస్సేన్, భూపాల్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వివేక్, మాజీ మంత్రి వినోద్, కలెక్టర్ వెంకట్రామారెడ్డి ఉన్నారు.

111 స్థానాల్లో టీఆర్‌ఎస్ గెలుస్తుంది

సిద్ది పేట, ఆంధ్రజ్యోతి: రాష్ట్రంలో 2.70 లక్షల డబుల్ ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని, త్వరలోనే అర్హులకు అందిస్తామని మంత్రి ఇంద్రకరణ్ అన్నారు. డబుల్‌బెడ్‌రూం ప్రారంభ అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలు ఒక్కసారి ఇక్కడికొచ్చి వీరి కళ్లలోని ఆనందాన్ని చూడాలని ఇంద్రకరణ్‌రెడ్డి కోరారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా 2019 ఎన్నికల్లో 111 అసెంబ్లీ స్థానాల్లో టీఆర్‌ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం చూసి ప్రతిపక్షాలకు నిద్ర పట్టడం లేదన్నారు.

డబుల్ ఇళ్లు అమ్మితే జైలుకే : హరీశ

గుడిసెలు, గుడారాల్లో జీవిస్తున్న వాళ్లకు, అద్దెకుంటున్న నిరుపేదల ఆత్మగౌరవం కోసమే కేసీఆర్ డబుల్‌బెడ్‌రూం పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. నిరుపేదలంతా సుఖంగా జీవించాలనే రూ.5 లక్షలపై చిలుకు డబ్బులు వెచ్చించి ఇల్లు కట్టించి, అన్నిసౌకర్యాలు కల్పించి తాళం చెయి ఇచ్చి గృహప్రవేశాలు చేయిస్తున్నామని చెప్పారు. ఎవరైనా డబుల్ ఇళ్లను అమ్ముకున్నా, కొనుగోలు చేసినా, అద్దెకిచ్చినా జైలుకు పంపిస్తామన్నారు. పదికాలాల పాటు సంతోషంగా ఇదే ఇళ్లలో ఉండాలని, పిల్లలకు ఉచితంగా చదువు, దుస్తులు, వసతులు కల్పిస్తామన్నారు. పిట్టలవాడ స్ఫూర్తితో రాష్ట్రమంతటా డబుల్‌బెడ్‌రూం ఇళ్లను త్వరితగతిన నిర్మిస్తామని చెప్పారు.

మురిసిన పిట్టలవాడ

- అట్టహాసంగా 'డబుల్' గృహప్రవేశాలు
- లబ్ధిదారులకు నూతన వస్త్రాలు పంపిణి

చిన్నకోడూరు : వేదమంత్రోత్చరణాల మధ్య వాయిద్యాల నడుమ అట్టహాసంగా చిన్నకోడూరు మండలం మందపల్లి గ్రామ మదిర పిట్టలవాడలో డబుల్ బెడ్‌రూం శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, హరీశ్‌రావుకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం తూర్పు వైపు నిర్మించిన 20వ డబుల్ బెడ్‌రూం ఇంటిని మొదటగా మంత్రులు ప్రారంభించారు. సంబంధిత లబ్ధిదారు దంపతులకు మంత్రులు నూతన వస్త్రాలు బహుకరించారు. డబుల్‌బెడ్‌రూంలు ఎలా ఉన్నాయని మంత్రి హరీశ్ లబ్ధిదారులను అడగ్గా "బాగున్నాయి సార్" అంటూ నవ్వుతూ సమాధానమిచ్చారు. అనంతరం వారు ప్రతి గృహాన్ని వరుస క్రమంలో ప్రారంభించారు. అంతకన్నా ముందుగా మంత్రులు ఇంటింటికీ నీటి సరఫరాను ప్రారంభించారు.

సభలో ప్రతి ఒక్కరికీ స్వీట్లు

గృహ ప్రవేశాల శుభ సందర్భంగా సభకు హాజరైన ప్రతిఒక్కరికీ స్వీట్లు పంపిణీ చేశారు. డబుల్ బెడ్‌రూం ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి 'డబుల్ కామిటా' తయారు చేయించి ప్రతి ఒక్కరికీ పంపిణీ చేయించారు.


దంపతులకు కొత్త వస్త్రాలు ఇస్తున్న మంత్రులు

ఎంపీపీకి మంత్రి పొగడ్తలు

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయిన నాటి నుంచి ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి ఎంతో శ్రద్ధ కనబరిచి పూర్తయ్యే వరకు ఏర్పాట్లు ఘనంగా చేశారని మంత్రి పొగడ్తలతో ముంచెత్తారు. పిట్టలోళ్ల పనికి వెళ్లినా సొంత పనిలా ఎంపీపీ దగ్గరుండి పర్యవేక్షణ చేయించారని ప్రశంసించారు. ప్రజాసేవ ద్వారా వెలకట్టలేని గౌరవం లభిస్తుందని అన్నారు.

గుడిసెలోకి వెళ్లిన మంత్రులు

గుడిసెలో ఎలా ఉంటున్నారంటూ క్షేత్రస్థాయిలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, హరీశ్‌రావు గుడిసెలోకి వెళ్లి పరిశీలించారు. ఇక నుంచి ఈ కష్టాలు తొలగుతాయని చెప్పారు.


గుమ్మడికాయతో దిష్టితిప్పుతున్న కలెక్టర్

గ్యాస్ సిలిండర్‌ను పంపిణీ చేసిన మంత్రులు

నూతన గృహ ప్రవేశాలను పురస్కరించుకుని గ్యాస్ సిలిండర్లను మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, హరీశ్‌రావు, ప్రభుత్వ సలహాదారు వివేక్, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, భూపాల్‌రెడ్డి, పాతూరి సుధాకర్‌రెడ్డి అందజేశారు.

కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్యరెడ్డి, జడ్పీటీసీ కమల రామచంద్రం, సర్పంచ్ మ్యాడ ఈశ్వరమ్మ, బాల్‌నర్సయ్య, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి చంద్రం, టీఆర్‌ఎస్ నాయకులు వేలేటి రాధాకిషన్‌శర్మ, సొసైటీ చైర్మన్లుమూర్తి బాల్‌రెడ్డి, కీసరి పాపయ్య, ఎఎంసీ చైర్మన్ కుంట వెంకట్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ముక్కిస సత్యనారాయణరెడ్డి, సర్పంచులు ఉమేశ్, ఆంజనేయులు, మేడికాయల వెంకటేశం, పార్టీ అధ్యక్షుడు ములకల కనకరాజు, నంగునూరు ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, సొసైటీ చైర్మన్‌లు ఎడ్ల సోంరెడ్డి, కోల రమేశ్‌గౌడ్, సర్పంచులు ఎల్లంకి రవిందర్‌రెడ్డి, తుంగ కనకయ్యలు పాల్గొన్నారు.


గ్యాస్ స్టౌవ్, సిలిండర్‌ను పంపిణీ చేస్తున్న వివేక్, ఫారూఖ్ తదితరులు


గృహప్రవేశం చేసిన డబుల్ బెడ్‌రూం ఇంట్లో పూజ చేస్తున్న మహిళ


గుడిసెలోకి వెళ్లి పరిశీలిస్తున్న మంత్రులు

సినిమాలు

సిద్దిపేట

బాలాజీ	గౌతమ్‌నంద
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	దర్శకుడు
వెంకటేశ్వర	నక్షత్రం

దుబ్బాక

శ్రీనివాస	గౌతమ్‌నంద

చేర్యాల

బాలాజీ	ఫిదా



కన్నుల పండువగా వరలక్ష్మీ వ్రతం



చేర్యాల వేణుగోపాలస్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలో మహిళలు

చేర్యాల: చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో వరలక్ష్మీ వ్రతాలను నోచుకున్నారు. ఇళ్లలో వరలక్ష్మీ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. చేర్యాలలోని వేణుగోపాలస్వామి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు. చుంచనకోట భువనేశ్వరీ మందిరంలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.



మోతే వేంకటేశ్వరాలయంలో యజ్ఞం చేస్తున్న పూజారులు

దుబ్బాకలో

దుబ్బాక/మిరుదొడ్డి: దుబ్బాక, మిరుదొడ్డి మండలాల్లోని ఆలయాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. చేర్వాపూర్‌లోని అనంత మహాలక్ష్మీ, మిరుదొడ్డిలోని శ్రీవేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలతోపాటు హోమం నిర్వహించారు.

బాధిత కుటుంబానికి ఫిక్స్‌డ్ డిపాజిట్

చేర్యాల: మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి పర్శరాములు డ్రైవర్‌గా పనిచేసేవాడు. కాగా, ఇటీవల ఆయన మరణించడంతో లైట్ మోటారు వెహికల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు మనోహర్, బాలయ్య, మురళి, శ్రీనివాస్ తదితరులు పర్శరాములు భార్య, పిల్లల పేరిట యూనియన్ తరపున రూ.15వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండును పర్శరాములు భార్యకు అందజేశారు.



పర్శరాములు భార్యకు బాండునందజేస్తున్న డ్రైవర్స్ యూనియన్ నాయకులు

'పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కారం'



బాలింత సందర్శనలో ఎంపీపీ

దుబ్బాక: పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కారమని దుబ్బాక ఎంపీపీ ర్యాకం పద్మ అన్నారు. శుక్రవారం దుబ్బాక మండలం చౌదర్‌పల్లిలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలింత గృహ సందర్శన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పుట్టిన ప్రతీ బిడ్డకు 6నెలల వరకు తల్లిపాలే పట్టించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త విజయలక్ష్మీ, ఆశావర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'కళాశాల వద్ద బస్‌షెల్టర్ నిర్మించాలి'

మిరుదొడ్డి: మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బస్ షెల్టర్‌ను నిర్మించాలని ఏబీవీపీ దుబ్బాక బాగ్ కన్వీనర్ కరుణాకర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.

నెలాఖరులోగా ఇంటింటికీ గోదావరి నీటినందిస్తాం

- రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక: దాబ్బాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఆగస్టు నెలాఖరులోగా ప్రతి ఇంటికీ గోదావరి నీటిని అందించి, ప్రజల దాహార్తిని తీరుస్తామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక మండలం చౌదర్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఏర్పాటుచేసిన నల్లాలను ప్రారంభించడంతోపాటు లబ్ధిదారులకు రాయితీపై గొర్రెలను ఆయన పంపిణీచేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి పనుల గురించి ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారని వివరించారు. మిషన్ భగీరథ పైపులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట ఎంపీపీ పద్మ, ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, మల్లన్నగుట్టల్ల చైర్మన్ రామచంద్రం, పశువైద్యాధికారి స్వాతి, సర్పంచులు సుగుణ, రవి, కైలాస్, నాయకులు శ్రీరాములు, రమేష్, దుబ్బరాజం, కుమార్, పర్శరాములు, రామంజనేయులు తదితరులున్నారు.



లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే

సీఎం కేసీఆర్‌ది అరాచకపాలన

- ప్రజాసంఘాల నాయకులు, కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

చేర్యాల: అహంకార వైఖరితో కమ్యూనిస్టులను తులనాడటం సబబుకాదని పేర్కొంటూ శుక్రవారం కొమురవెల్లిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనంచేశారు. ఈ సందర్భంగా నాయకులు యాదవరెడ్డి, సత్తిరెడ్డి, ఇస్తారి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అరాచకపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. దీన్ని నిలదీస్తున్న కమ్యూనిస్టులు, వామపక్షాలు, ప్రతిపక్షా లపై నోరు పారేసుకోవడం తగదన్నారు. సీఎం హోదాలో ఉండి మాట్లాడిన ఈ మాటలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమణారెడ్డి, భాస్కర్, కృష్ణారెడ్డి, మల్లేశం, సాయిలు, యాదయ్య, కృపాకర్, దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.



చేర్యాలలో దిష్టి బొమ్మను దహనంచేస్తున్న నాయకులు

చేర్యాలలో

టీ-మాస్ ఫోరం ఆధ్వర్యంలో చేర్యాలలో శుక్రవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనంచేశారు. ఫోరం నాయకురాలు దాసరి కళావతి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌మావో, రాజు, భాస్కర్, జనార్ధన్, ముస్త్యాల ప్రభాకర్, నూర్‌బీ, రాం ప్రసాద్, శ్రీనివాస్, బైర్ల లింగం పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలించొద్దు

- అల్వాల్‌లో తరలింపును అడ్డుకున్నరైతులు

మిరుదొడ్డి: డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల పేరుతో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని అల్వాల గ్రామ రైతులు ఆరోపించారు. శుక్రవారం గ్రామంలోని కూడవెల్లి వాగునుంచి ఎక్స్‌కవేటర్‌తో ఇసుక తవ్వకాలకు అనుమతులు లేకున్నా ఎక్స్‌కవేటర్‌తో ఇసుకను తవ్వి తరలిస్తుండగా గ్రామస్థులు అడ్డుకున్నారు. ఎక్స్‌కవేటర్‌తో ఇసుక తవ్వకాలు చేయొద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ ఇసుక వ్యాపారులు వాటిని పట్టించుకోకుండా ఇసుకను తరలిస్తున్నారన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారికి పోలీసుల అండదండలు కూడా ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఓ పోలీసు అధికారి కూడవెల్లి పరివాహక ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ఓ గ్రామంలో బ్రోకర్‌ను పెట్టుకుని ఇసుక వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాలాభివృద్ధికి తాము అడ్డంకి కాదని, ఎక్స్‌కవేటర్‌లతో ఇసుకను తరలించకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న మిరుదొడ్డి పోలీసులు అక్కడి చేరుకుని ఎక్స్‌కవేటర్‌తో ఇసుక తవ్వకం జరగకుండా కూలీలతో తవ్వించేలా చూస్తామని హామినివ్వడంతో ఆందోళన విరమించారు.



ఆందోళన చేస్తున్న అల్వాల్ రైతులు

ప్రహరీ పనుల పరిశీలన

మిరుదొడ్డి: మిరుదొడ్డి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రహరీ నిర్మాణ పనులను శుక్రవారం ఏఎంసీ చైర్మన్ బాపురెడ్డి పరిశీలించారు. ప్రహరీ నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరయ్యాయని, త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆయనవెంట ఏఎంసీ వైస్‌చైర్మన్ శ్రీనివాస్, రమేష్, రాధకృష్ణా తదితరులున్నారు.



పనులను పరిశీలిస్తున్న బాపురెడ్డి

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చేర్యాల: చేర్యాల పెద్దమ్మ గడ్డ జడ్పీఎస్ఎస్ 1988-89 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తిచేసిన 30 సంవత్సరాల తర్వాత శుక్రవారం ఒక్కచోట కలిసుకుని పూర్వవిద్యార్థుల సమ్మేళన నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

'పేపర్-2ను తిరిగి నిర్వహించాలి'

మిరుదొడ్డి: ఇటీవల నిర్వహించిన పేపర్-2 టెట్ పరీక్షలో ప్రభుత్వం ఇంటర్మీడియట్ సిలబస్ ఇచ్చి నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిందని టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, మిరుదొడ్డి మండలాధ్యక్షుడు రామచంద్రం అన్నారు. శుక్రవారం మిరుదొడ్డిలో వారు మాట్లాడారు. బీఈడీ విద్యార్థికి పదో తరగతిలోపు సిలబస్ మాత్రమే ఇవ్వాలన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన పేపర్-2 టెట్ ఫలితాల్లో 19.57 మాత్రమే ఉత్తీర్ణత సాధించారన్నారు. గ్రేస్ మార్కులను కలిపి, పేపర్-2 పరీక్షను తిరిగి నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

'విద్యారంగంపై నిర్లక్ష్యం తగదు'

చేర్యాల: విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి అన్నారు. శుక్రవారం చేర్యాల ప్రభుత్వ హాస్టళ్లను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడు నెలలుగా మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయకపోవడంతో హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదలచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయనవెంట ప్రశాంత్, శ్రీకాంత్, కరుణాకర్, నరేశ్ తదితరులున్నారు.

కిసాన్ మోర్చా నూతన కమిటీ

చేర్యాల టౌన్: బీజేపీ కిసాన్ మోర్చా చేర్యాల రూరల్ మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండలాధ్యక్షుడు నర్ర మహేందర్‌రెడ్డి ప్రకటించారు. అధ్యక్షుడిగా మంతెన హనుమారెడ్డి, ఉపాధ్యక్షులుగా పుర్మ రాంరెడ్డి, అజిత్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా బర్మ శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, కార్యదర్శులుగా గుజ్జుల చంద్రారెడ్డి, దొండకాయల నర్సింహులు, కోశాధి కారిగా కొల్ల వాసుదేవరెడ్డి తదితరులు ఎన్నికయ్యారని తెలిపారు.

వర్షాలు పడాలని కప్పతల్లి ఆట



వర్షాలు కురియాలని వరుణ దేవుడ్ని ప్రార్థిస్తూ తొగుట మండలం వెంకట్రావుపేటలో శుక్రవారం కప్పతల్లి ఆడుతున్న చిన్నారులు

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- మహిళల ప్రత్యేక పూజలు

సిద్దిపేట రూరల్: సిద్దిపేట మండలం తడకపల్లి శ్రీ విద్యా అరణ్య ఆవాస విద్యాలయం ఆవరణలోని సరస్వతీ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులతోపాటు సిద్దిపేట పట్టణానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఈ వ్రతంలో పాల్గొన్నారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఏవీ బాలేశం మాట్లాడుతూ, శ్రావణ శుక్రవారం అమ్మవారిని పూజించిన ఆడపడుచులకు కొంగుబంగారమవుతుందన్నారు. తెలంగాణ జాగృతి మహిళా విభాగ్ జిల్లా కన్వీనర్ డా.సువర్ణదేవి మాట్లాడుతూ, తల్లిదండ్రుల భక్తి, ఆరాధన పిల్లలకు అలవాటుకు మార్గం అవుతుందన్నారు. శ్రావణ మాసంలో మానవ జీవన విధానంలో అనేక మార్పులు వస్తాయన్నారు. కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ కార్యవర్గ సభ్యులు శైలజ, మోహన్‌రావు, బత్తుల నారాయణ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సరస్వతీ అలయంలో వ్రతం చేస్తున్న మహిళలు



పాలమాకుల వేంకటేశ్వర ఆలయంలో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

నంగునూరులో

నంగునూరు: మండలంలోని గ్రామాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా పలు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. పాలమాకుల వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. నంగునూరు వేంకటేశ్వర ఆలయంలో వెల్కటూరు గ్రామంలోని వశిష్ట పరంపర ఆధ్యాత్మిక ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో పండితులు, ఆలయ పూజారులు మహిళలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరాహార దీక్ష

- నేడు సిద్దిపేటలో ప్రారంభించనున్న సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల జేఏసీ

సిద్దిపేట రూరల్: తెలంగాణ సర్వశిక్షా అభియాన్ కింద వివిధ కేటాగిరిల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేటలో ఈరోజు ర్యాలీ నిర్వహించి నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలంగాణ సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల జేఏసీ సిద్దిపేట జిల్లా ప్రతినిధులు సురేందర్, బాలకిషన్, భిక్షపతి, వెంకటరామిరెడ్డి, రాజేశ్, మహేందర్‌చారీ తెలిపారు. అంబేద్కర్ సర్కిల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపడుతామన్నారు. జిల్లాలో పాఠశాలల స్థాయిలో పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్‌గా, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌గా, డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా, డీఎల్ఎమ్‌టీ డీపీవో ఆపరేటర్‌గా, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్, సీఆర్‌టీలతో పాటు మొత్తం 616 మంది జిల్లాలో పనిచేస్తున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో జిల్లాలోని ఉద్యోగులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సమస్యలు పరిష్కరించాలని డీఈవోకు వినతి

- వినతి పత్రాన్ని సమర్పించిన ప్రధానోపాధ్యాయుల సంఘం



డీఈవో కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని సమర్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు

సిద్దిపేట రూరల్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమస్యలను పరిష్కారించాలని కోరతూ శుక్రవారం రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం సిద్దిపేట జిల్లా ప్రతినిధులు డీఈవో కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఆనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. సీఎస్, డీవోల రెమ్యూనరేషన్ మంజూరు చేయాలని, సకల జనుల సమ్మె కాలానికి సంబంధించిన ఈఎల్ఎస్ మంజురూ చేయాలని, వేసవి సెలవుల్లో ఏఎస్ఈ మే, జూన్‌లో పనిచేసిన రోజులకు ఈఎల్ఎస్ మంజురూ చేయాలని, సర్వీస్ రిజిస్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలనే తదితర డిమాండ్లను పరిష్కారించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, రాజప్రభాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, అన్నమారెడ్డి, లక్ష్మయ్య తదితరులు వినతిపత్రాన్ని సమర్పించిన వారిలో ఉన్నారు.

టెట్ సిలబస్‌ను మార్చాలి

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

సిద్దిపేట టౌన్: టెట్ పేపర్-2 ఫలితాల్లో కేవలం 19 శాతం మంది అభ్యర్థులు మాత్రమే అర్హత సాధించడం దారుణమని, వెంటనే సిలబస్‌ను మార్చాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత సిలబస్‌తో ఎంతోమంది విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. బయాలజీ సైన్స్ ఇతర కోర్సు విద్యార్థులకు మ్యాథమెటిక్స్‌లో పరీక్ష నిర్వహించడంతో అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తయారుచేసిన సిలబస్‌ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మార్చి బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

సిద్దిపేట మున్సిపాలిటీ: సిద్దిపేట విద్యార్థులకు, యువతకి వ్యక్తిత్వ వికాసం జ్ఞాపక శక్తి, స్టడీ స్కిల్స్‌పై ప్రముఖ సైకాలజిస్ట్ గణేష్ కుమార్‌చే ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు లైఫ్ సెట్ ఆర్గనైజేషన్ ప్రతినిధి బి.అనిల్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5, 6, తేదీల్లో పట్టణంలోని కొండ మల్లయ్య గార్డెన్, వీఏఆర్ గార్డెన్‌లలో శిక్షణా కార్యక్రమాలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 9666936007, 9666937007, నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

వస్తు సేవల పన్నుపై కార్యశాల

సిద్దిపేట టౌన్: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వస్తు సేవల పన్నుపై శుక్రవారం కార్యశాలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, కొత్త పన్ను విధానంపై పూర్తిస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామన్నారు. గ్రామీణుల్లో దీనిపై అనేక అపోహలున్నాయని, వాటిని తొలగించుటకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. కామర్స్ విభాగం అధిపతి డాక్టర్ గోపాల సుదర్శనం మాట్లాడుతూ, జీఎస్టీకి ముందు గతంలో దేశంలోని రాష్ట్రాల మధ్య సరుకులను ఎగుమతి చేసేటప్పుడు చెక్‌పోస్టు, సెస్‌ల రూపంలో వ్యాపారులపై భారం పడేదని, ప్రస్తుత విధానంతో వాటినుంచి విముక్తి కలిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల సుదర్శనం రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో లెక్చరర్లు సతీశ్, విశ్వేశ్వర శర్మ, చెప్పెల హరినాథ శర్మ, శ్రీనివాస్, సరోజ, డాక్టర్ రామాచారీ, డాక్టర్ అయోద్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బాబు
- దీక్షకు సంఘీభావం తెలిపిన టీడీపీ

సిద్దిపేట టౌన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేవపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పెద్ద మాతరి బాబు కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ చేస్తున్న దీక్షలు శుక్రవారానికి 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బాబు మాట్లాడారు. సీఎం కేసీఆర్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. 8రోజులుగా దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. కాగా, టీడీపీ నాయకులు దర్పిల్లి చంద్రం, తాటికొండ రమేశ్, దరిపల్లి శ్రీనివాస్ తదితరులు దీక్షలకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రోమాల బాబు, పర్శరాములు, కొలిమి మల్లేశం, రవి, ఇమాంబాద్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, బాలమల్లు, రాజయ్య, బాగి చంద్రయ్య, బండారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న టీడీపీ నాయకులు

ప్రజా నాయకులను విడుదల చేయాలి

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

సిద్దిపేట మున్సిపాలిటీ: పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన అరుణోదయ సాంస్కృతిక సంఘం నాయకుడు యాదగిరి, రైతు కూలీ పోరాట సమితి నాయకుడు మూర్తి శ్రీనివాస్‌రెడ్డిలను వెంటనే కోర్టులో హాజరుపరచాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజా హక్కుల సంఘం అధ్యక్షుడు ఆర్.భూపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. మఫ్టీలో వచ్చిన పోలీసులే వారిని అరెస్టు చేసి తీసుకెళ్ళారన్నారు. రాష్ట్రంలో ప్రజా హక్కులకై పోరాడుతున్న వారిపై నిర్బంధ చర్యలు పెరిగిపోయాయని విమర్శించారు. ప్రజల్ని ప్రభుత్వమే రెచ్చగొడుతూ మరో సిరిసిల్లా-జగిత్యాల పోరాటాలను పునరావృతం అయ్యేలా చేస్తున్నదన్నారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరచాలని, వారికి ఏమైనా హాని జరిగితే పూర్తి బాధ్యత ప్రభుత్వం, పోలీసులే వహించాలన్నారు. ఈ సమావేశంలో అరెస్టయిన యాదగిరి సహచారి ప్రియాంక, మేకల రాములు, సత్యం, సంతోష్, సతీష్, మహేందర్, యాదగిరి తల్లి కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూపతి తదితరులు

గురుకుల పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

సిద్దిపేట మున్సిపాలిటీ: సిద్దిపేట అర్బన్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో 5, 6, 7, తరగతుల్లో ప్రవేశాలకు మైనార్టీ వర్గానికి చెందిన బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.లింగం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతిలో 29, ఆరవ తరగతిలో 30, ఏడవ తరగతిలో 28 సీట్లు ఖాళీలున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9550926738, 9581531655, 7995057923 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

తల్లి పాలపై ఐసీడీఎస్ ఊరూరా అవగాహన



బాలింతలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

నంగునూరు: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల్లో శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో గర్భిణులకు పౌష్ఠికాహారం, బాలింతలకు తల్లి పాలపై వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు అవగాహన కల్పించారు. వారోత్సవాల్లో భాగంగా ఎన్ఎం, అంగన్‌వాడీ, ఆశా వర్కర్స్ గృహ సందర్శన నిర్వహించారు. శ్రేష్ఠమైన తల్లి పాలను బిడ్డలకు ఆరు నెలల వరకు పట్టించాలన్నారు.

హజ్ యాత్రికులకు ఏఐఎంఐఎం సన్మానం

సిద్దిపేట మునిసిపాలిటీ: ఏఐఎంఐఎం సిద్దిపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగానే ఈసారి కూడా హజ్ యాత్రకు వెళ్తున్న వారిని పట్టణాఅధ్యక్షుడు అబ్దుల్ బషీర్ సాదీ తదితరులు శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఏఐఎంఐఎం కార్యదర్శి మునీర్, ఎజ్దానీ జాఫర్, అబూద్, అఫ్జల్, వాజిద్, అర్షద్, జాకీర్, నవాజ్ పాల్గొన్నారు.

హుస్నాబాద్ సినిమాలు

వెంకటేశ్వర - నక్షత్రం
వెంకటేశ్వర కళామందిర్ - మాయామాల్

సీఎం వ్యాఖ్యలపై సీపీఐ, సీపీఎం నిరసన



కళ్లకు గంతలు కట్టుకుని, మోకాళ్లపై నిల్చుని నిరసన తెలుపుతున్న నాయకులు

బెజ్జంకి: ప్రగతి భవన్‌లో కమ్యూనిస్టుల గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ 'కమ్యూనిస్టు కొడుకులు ఉన్నారా' అని అవహేళనగా మాట్లాడడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో శుక్రవారం సీపీఐ, సీపీఎం నాయకులు నోటికి, కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిలుచుని నిరసన వ్యక్తం చేశారు. కొందరు నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టు నాయకులను సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రే అలా అనడం తెలంగాణలో నాటి రజాకార్ల పాలనను తలపిస్తోందన్నారు. కేసీఆర్ ఒంటెత్తు పోకడ మానుకుని ప్రగతి భవన్‌లో అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బోనగిరి రూపేష్, ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగెం మధు, సారయ్య, సలీం పాల్గొన్నారు.

'మొక్కలను సంరక్షించి భూదేవి రుణం తీర్చుకోండి'



మొక్కలను నాటుతున్న ఎంపీపీ స్వామి, జడ్పీటీసీ లక్ష్మణ్

కోహెడ: హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం వల్ల భూదేవి రుణం తీర్చుకున్నవారమవుతామని ఎంపీపీ ఉప్పుల స్వామి, జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం కోహెడ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకుని ప్రతిరోజు నీళ్లు పోస్తూ, అప్పుడప్పుడు ఎరువులు అందిస్తే ఎదుగుదల ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాట జగన్‌రెడ్డి, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, సీపీ అర్పిత, కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డుఅసిస్టెంట్ మహేష్, వీఆర్వో శంకర్, ఎంపీటీసీ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాల కోసం దేవతా విగ్రహాలకు జలాభిషేకాలు



బతుకమ్మ ఆడుతూ వరుణుడిని ప్రార్థిస్తున్న మహిళలు



అభిషేకానికి బిందెలతో నీళ్లు తీసుకెళుతున్న గ్రామస్థులు

కోహెడ మండలం బస్వాపూర్ పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో వర్షాలు కురువాలని వరుణుడిని ప్రార్థిస్తూ మహిళలు ఖాళీ బిందెలను బతుకమ్మలుగా పెట్టి, వాటి చుట్టూ తిరుగుతూ వరుణ దేవుడిని కొలుస్తూ పాటలు పాడారు. ఊరేగింపుగా వెళ్లి పోశమ్మ, హనుమాన్, సారలమ్మ వనదేవత ఉత్సవ విగ్రహాలకు జలాభిషేకం చేశారు. - కోహెడ

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

● దేవాలయాల్లో మహిళల ప్రత్యేక పూజలు

హుస్నాబాద్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ డివిజన్‌లో మహిళలు వైభవంగా వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. పట్టణంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. హుస్నాబాద్‌లోని సంతోషిమాత ఆలయం, పార్థసారథి గీతా మందిరం, మార్కండేయ ఆలయం, గోదాంగడ్డ ఆంజనేయస్వామి ఆలయంలో మహిళలు సామూహికంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. తీర్థప్రసాదాలు అందించిన పూజారులు వారిని ఆశీర్వదించారు.

మద్దూరులో

మద్దూరు: మండలంలోని దేవాలయాల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మద్దూరులోని రామాలయంలో, గాగిల్లాపూర్‌లోని దేవాలయంలో మహిళలు సర్పంచ్ మేక శ్రీలత ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పూజారులు తిరుపతయ్య, ఆగాచారి వారితో వ్రతాన్ని చేయించారు.



హుస్నాబాద్‌లోని పార్థసారథి గీతా మందిరంలో, సంతోషిమాత ఆలయంలో, గాగిల్లాపూర్‌లోని దేవాలయంలో వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్న మహిళలు

సరస్వతీ శిశుమందిర్‌లో రక్షా బంధన్ వేడుకలు

● ఆర్డీవో శంకర్‌కుమార్‌కు రాఖీ కట్టిన విద్యార్థినులు

హుస్నాబాద్: పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో శంకర్‌కుమార్‌కు విద్యార్థినులు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ హెచ్ఎం గట్టు రమాదేవి, గడిపె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో గర్భిణులకు పౌష్టికాహారం

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పూర్ణిమ



గర్భిణులకు సామూహిక సీమంతం చేస్తున్న సూపర్‌వైజర్ పూర్ణిమ

మద్దూరు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు ప్రభుత్వం అందిస్తోన్న పౌష్టికాహారం వల్ల ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మిస్తారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పూర్ణిమ తెలిపారు. శుక్రవారం కొండాపూర్‌లోని శివ్వీతండా, దుబ్బతండా, పొట్టిదేవులతండా, రెడ్యానాయక్‌తండా, పాద్యహిర్యాతండాతో పాటు మర్మాముల గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. అంతకుముందు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. తల్లిపాల ప్రాముఖ్యతను పూర్ణిమ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసవర్మ, మర్మాముల సర్పంచ్ వూట్ల అనిల్‌రెడ్డి, ఎంపీటీసీ పరశురాములు, ఏఎన్ఎం కవిత, జయశ్రీ, మోహిని, మణెమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ పరిధిలో సమస్యలపై జేఏసీ వినతి

హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్ నగర పంచాయతీలో వీధిదీపాలు, మురుగు కాల్వల శుభ్రత, దోమల నివారణ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జేఏసీ చైర్మన్ వడ్డేపల్లి మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం నగర పంచాయతీ అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. అక్కన్నపేట రోడ్డులో, పాల డెయిరీ మెయిన్ రోడ్డు, శాంతినగర్, బీసీ హాస్టల్ వెనుక, నాగారం మెయిన్ రోడ్డు, టీచర్స్ కాలనీ, పోలీస్‌స్టేషన్ వైపున, డిపో వెనుక కాలనీ తదితర ప్రాంతాల్లో వీధిదీపాలు వెలుగడం లేదని ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే మురుగు కాల్వలను శుభ్రం చేయడంలేదని, దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల కోచైర్మన్ రాంచంద్రం, అబ్బరబోయిన రాజ్‌కుమార్ తదితరులున్నారు.

ప్రమాదకర గుంతల పూడ్చివేత



ప్రమాదకర గుంతను పూడుస్తున్న దృశ్యం

మద్దూరు: మండలకేంద్రం నుంచి ముస్త్యాల మీదుగా చేర్యాల మండల కేంద్రానికి వెళ్లే రహదారిలో గ్యాస్ గోదాం ఎదురుగా ప్రమాదకరంగా మారిన గుంతను శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో పూడ్చివేశారు. సీపీఎం మండల కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ మండలకేంద్రాలను కలుపుతూ డబుల్ బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు గతంలో ప్రభుత్వం ప్రకటించినా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఈ రోడ్డు పొడవునా అనేక గుంతలు ఏర్పడటంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని మండిపడ్డారు. దీనిపై ఎమ్మెల్యే ముత్తిరెడ్డి స్పందించి డబుల్‌బీటీ రోడ్డు వేయించాలని డిమాండ్ చేశారు.

'కస్తూర్బా'లో మెనూ ప్రకారం ఆహారమివ్వడం లేదు

● ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి



విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మద్దూరు: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందకపోవడంతో పాటు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థినుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలైనా విద్యార్థినులకు కాస్మొటిక్ ఛార్జీలు, ఆరోగ్య పరీక్షలు అందడం లేదని మండిపడ్డారు. జిల్లా అధికారులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, కార్తీక్, ప్రణయ్, రమేష్, మోహీజ్, సాయి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

కోహెడ: కోహెడ గ్రామ పంచాయతీ ఆవరణలో మ్యాక్స్‌క్యూర్ ఆస్పత్రి వైద్యులు శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, సర్పంచ్ జగన్‌రెడ్డి ప్రారంభించారు. 200 మంది రోగులను పరీక్షించి 20వేల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఎంపీటీసీ నాగరాజు, బోనగిరి తిరుపతి, మంద రాజయ్య, అనిల్, అక్షయ, సురేష్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	ఫిదా
యాదగిరి	గౌతమ్‌నంద
తూప్రాన్	
వెంకటేశ్వర	గౌతమ్‌నంద

శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు

● దేవాలయాల్లో సామూహికంగా వరలక్ష్మి వ్రతం, కుంకుమార్చన ● జగదేవ్‌పూర్‌లో ఎల్లమ్మతల్లికి పుస్తెమట్టెల సమర్పణ





దుద్దెడలోని దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు, గజ్వేల్‌లోని శేషసాయి మందిరంలో మహిళల ప్రత్యేక పూజలు

గజ్వేల్‌అర్బన్: పట్టణంలోని శేషసాయి మోక్ష మందిరంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. శేషసాయి మోక్ష మందిరంలో, లక్ష్మీప్రసన్ననగర్ కాలనీతో పాటు పలు కాలనీల మహిళలు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో వ్రతాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ సభ్యులు నర్సింహారావు, పేర్ల శ్రీనివాస్, ఉప్పల మెట్టయ్య, మల్లారెడ్డి సహకరించారు.

రూరల్‌లో

గజ్వేల్‌రూరల్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని గజ్వేల్ మండలంలోని గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాలు మహిళలు, భక్తులతో కిటకిటలాడాయి.

కొండపాకలో

కొండపాక: శ్రావణ శుక్రవారం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. దుద్దెడలోని స్వయంభూ శంభుదేవుని ఆలయంలో, మర్పడగలోని విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జగదేవ్‌పూర్‌లో

జగదేవ్‌పూర్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని జగదేవ్‌పూర్‌లోని వేంకటేశ్వరాలయంలో మహిళలు సామూహికంగా వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సామూహికంగా వరలక్ష్మి వ్రతం జరిగింది. అమ్మవారికి వరలక్ష్మిశివ దంపతులు పుస్తెమట్టెలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

● పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు



హరితహారం మొక్కను పరిశీలిస్తున్న డీఎస్‌వో వెంకటేశ్వర్లు

ములుగు: హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నాటుతున్న మొక్కలను ఎండిపోకుండా సంరక్షించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పౌరసరఫరాల జిల్లా అధికారి, ములుగు మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని నర్సాపూర్ గ్రామంలో నాటిన మొక్కలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. మొక్కలు ఎండిపోకుండా ట్యాంకర్లతో నీటిని తెచ్చి పోయాలన్నారు. నాటిన ప్రతి మొక్కను బతికించాలనే సంకల్పం అందరిలో ఉండాలన్నారు. మొక్కలకు అమర్చిన ట్రీగార్డులను తొలగించినా, ఎత్తుకెళ్లినా కఠినచర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. వర్షాలు కురియగానే మండలంలో పూర్తిస్థాయిలో మొక్కలు నాటేందుకు ప్రజలందరు సిద్ధంగా ఉండాలని వెంకటేశ్వర్లు కోరారు. ఆయన వెంట ఎంపీడీవో దిలీప్‌కుమార్, సర్పంచ్ మల్లేశ్ యాదవ్, ఏపీవో సురేందర్, రాజు తదితరులున్నారు.

'మధిర గ్రామాలను పంచాయతీలుగా గుర్తించాలి'

ములుగు: మండలంలోని మధిర గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కొత్తూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కిష్టాగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొత్తూర్ మధిర గ్రామమైన బండతిమ్మాపూర్‌ను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తే అభివృద్ధి పనులకు సులభమవుతుందన్నారు. 1000 మంది జనాభా, 650కి పైగా ఓటర్లున్నప్పటికీ మధిర గ్రామంగానే ఉండడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మధిర గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కిష్టాగౌడ్ విజ్ఞప్తి చేశారు.

జిల్లాలోని విద్యార్థులతో సభ్యత్వ నమోదు

● టీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పాండుగౌడ్



విద్యార్థులకు సభ్యత్వ నమోదు రశీదులను అందిస్తున్న నాయకులు

మర్కుక్: జిల్లాలోని విద్యార్థులందరిచే టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు చేయిస్తున్నామని టీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పాండుగౌడ్ అన్నారు. మర్కుక్ మండలం పాములపర్తిలోని బీఎడ్ కళాశాల విద్యార్థులతో శుక్రవారం టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఇప్పటికే 35వేల మందికి సభ్యత్వం ఇచ్చామని పాండుగౌడ్ చెప్పారు. టీఆర్‌ఎస్ పట్ల అంకితభావంతో విద్యార్థులందరు ముందుకొస్తున్నారన్నారు. అనంతరం బీఎడ్ కళాశాలలో కమిటీని వేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, చందు, శ్రీకాంత్, రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం 18 వేలు చెల్లించాలి

● సీఐటీయూ ఐసీజీ అధ్యక్షుడు బండ్ల స్వామి

గజ్వేల్‌అర్బన్: కార్మికులందరికీ కనీస వేతనం 18వేలు చెల్లించాలని సీఐటీయూ గజ్వేల్ ఇండస్ట్రియల్ కమిటీ గజ్వేల్(ఐసీజీ) అధ్యక్షుడు బండ్ల స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని పలు పరిశ్రమలలో కనీస వేతనాలు అమలు కావడం లేదని, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు అమలు చేయడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలో కనీస వేతనం రూ.18వేలుగా నిర్ణయించబడిందని, మన రాష్ట్రంలో అదే విధమైన వేతనాలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 52 రకాల జీవోలను సవరించి వెంటనే కొత్త జీవోను విడుదల చేయాలన్నారు. స్వామి వెంట సీఐటీయూ ఇండస్ట్రియల్ కమిటీ కార్యదర్శి చంద్రబోయిన ఎల్లయ్య, స్వామి, రాజు, బాల్‌రాజ్, నరేశ్ తదితరులున్నారు.

కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారు

● టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమయ్యయాదవ్

జగదేవ్‌పూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమయ్యయాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం సీఎం కేసీఆర్ మీడియాతో మాట్లాడిన తీరును చూస్తే మతిభ్రమించి మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోందన్నారు. తన తప్పును ప్రశ్నించే వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు శివాలెత్తిపోతున్నారని, తనకు వ్యతిరేకంగా రాస్తున్నారంటూ మీడియాను కూడా తిట్టడం విచారకరమన్నారు. ప్రతిపక్షాలు, మీడియా గొంతు నొక్కేందుకు సీఎం బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఆ బెదిరింపులకు ఎవ్వరూ భయపడరని భూమయ్యయాదవ్ పేర్కొన్నారు. ఆయన వెంట తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీకాంత్, టీడీపీ మండలాధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, తెలుగుయువత మండలాధ్యక్షుడు కిరణ్‌గౌడ్, హరి తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భూమయ్యయాదవ్

'ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'



విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

గజ్వేల్‌అర్బన్: ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 327 విద్యుత్ కార్మికుల యూనియన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌గౌడ్, కార్యదర్శి భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని విద్యుత్ ఉపకేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కార్మికులకు తమ యూనియన్ తరఫున సంఘీభావం తెలుపుతూ వారు మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవేనన్నారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి వసతులు దక్కకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాస్, టి.శ్రీనివాస్, పంబాల యెల్లం, ముస్తాఫా, రఘుపతి, బాల్‌రాజు, యాదగిరి తదితరులున్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను జయప్రదం చేయండి

● రాష్ట్ర నాయకుడు యెల్లు రాంరెడ్డి

గజ్వేల్‌అర్బన్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కోవ లక్ష్మణ్ పర్యటనను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు యెల్లు రాంరెడ్డి పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలోని ఆర్&బీ అతిథిగృహంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ పార్టీల నాయకులు లక్ష్మణ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారన్నారు. మోదీ సారథ్యంలో చేపడుతున్న అభివృద్ధి పథకాలను చూసి దేశవ్యాప్తంగా బీజేపీకి ఆదరణ పెరుగుతుందన్నారు. అందులో భాగంగానే గజ్వేల్ నియోజకవర్గంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు కోవ లక్ష్మణ్ విచ్చేస్తున్నందున ఆదివారం ఉదయం 10గంటలకు ప్రజ్ఞాపూర్‌లోని హరిత రెస్టారెంట్ నుంచి గజ్వేల్ ఇందిరాపార్కు చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, ఇందిరాపార్కు చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించి, బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు రాంరెడ్డి పేర్కొన్నారు. అనంతరం అయ్యప్ప ఆలయ ఫంక్షన్ హాల్‌లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తల చేరిక ఉంటుందన్నారు. ఈ సమావేశంలో యెల్లు రాంరెడ్డితోపాటు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పేర్ల శ్రీనివాస్, నాయకులు రాములు, శ్రీనివాస్, శ్రీధర్, సురేష్, మనోహర్, అశోక్, సాయిబాబ తదితరులున్నారు.



సమావేశానికి హాజరైన బీజేపీ నాయకులు

రైతులకు పరిహారం అందజేత

జగదేవ్‌పూర్: మండలంలోని పీర్లపల్లి గ్రామంలో రైతులకు శుక్రవారం చెక్కుల పంపిణీ చేశారు. కాళేశ్వరం-చేవెళ్ల ప్రాజెక్ట్‌లో భాగంగా గంధమల్లకు కాల్వ నిర్మాణానికి ఈ గ్రామానికి చెందిన పలువురు రైతుల భూములను ప్రభుత్వం సేకరించింది. కాగా 28మంది రైతులకు చెందిన 22ఎకరాల భూమికి రూ.1.10కోట్ల పరిహారం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధరవీందర్‌రెడ్డి, వీఆర్వో ప్రవీణ్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, యాదవరెడ్డి, యాదగిరి తదితరులున్నారు.


సంగారెడ్డి జిల్లా రాజంపేటలోని లక్ష్మి ఆలయంలో భక్తుల రద్దీ

సౌభాగ్యలక్ష్మీ..రావమ్మా!

శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలో పలు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.









సిద్దిపేట సంతోషిమాత ఆలయంలో పూజలు చేస్తున్న యువతి, మెదక్‌లోని జీకేఆర్ గార్డెన్‌లో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు, రాజంపేటలో వరలక్ష్మి వ్రతాలు చేస్తున్న మహిళలు, అమ్మవారి ప్రత్యేక అలంకరణ


సిద్ధాంతి మహేశ్వర శర్మ

రాఖీ పౌర్ణమి రోజు చంద్రగ్రహణం

- **ఉదయం 11 లోపే రాఖీ కట్టాలి**
- **మధ్యాహ్నం 2 లోపే భోజనాలు చేయాలి**
- **మహేశ్వర సిద్ధాంత శర్మ**

సంగారెడ్డి రూరల్ : అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగానికి, అనుబంధానికి, ఆత్మీయతలకు ప్రతిబింబంగా నిలిచేది రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పండగ. పౌర్ణమి రోజునే చంద్రగ్రహణం రానున్నదని సిద్ధాంతి మహేశ్వర సిద్ధాంత శర్మ తెలిపారు. ఆగస్టు 7వ తేది శ్రావణ శుద్ధ పౌర్ణమి రోజు శ్రవణా నక్షత్రం, మకర రాశిలో గ్రహణం ఏర్పడుతుందని ఆయన వెల్లడించారు. ఈ చంద్ర గ్రహణం 10.52 నిమిషాలకు వచి రాత్రి 12.48 గంటల వరకు ఉంటుందన్నారు. కావున ఉదయం చేయాల్సిన కార్యక్రమాలు నిర్వహించకోవచ్చు, నూతన యజ్ఞ పవిత్ర ధారణ చేసుకోవచ్చని, కానీ నవ ఉపకర్మ చేయకూడదని తెలిపారు. భాద్రపద కర్మ పౌర్ణమి రోజున ఆచరించాలని చెప్పారు. రాఖీపౌర్ణమి రోజున గ్రహణం వస్తున్నందున అన్నా, తమ్ముళ్లకు రక్షాబంధన్ ఉదయం 11 గంటలలోపే కట్టాలని, మధ్యాహ్నం రెండు గంటల వరకు భోజనాలు ముగించుకోవాలని సూచించారు. రాత్రివేళల్లో భోజనం చేయరాదన్నారు. బాలలు, వృద్ధులు, వ్యాధిగ్రస్థులు, ఉపవాస దీక్షలు పాటించని వారు రాత్రి 8 గంటల లోపు భోజనాలు చేయొచ్చన్నారు. కొత్త జంధ్యం వేసుకునే వారు ఉదయం 10.30 గంటల లోపు వేసుకోవాలని, ఆలయాల్లో ఉదయం 10.45 గంటల వరకు పూజల నిమిత్తం దర్శనం కల్పించి ఆలయాలను మూసివేయాలని సూచించారు. ఈ ఏడు ఉపనయనం చేసుకున్న వారు ఉపకర్మ చేయకూడదని తెలిపారు. రుగ్వేదులు భాద్రపద శుద్ధ త్రయోదశి సోమవారం, యజుర్వేదులు భాద్రపద శుద్ధపూర్ణిమ బుధవారం ఉపకర్మ ఆచరించాలని వెల్లడించారు. రాఖీ పౌర్ణమి రోజున యజ్ఞోపవిత ధారణ చేసుకునే వారు సోమ, మంగళవారం రెండు రోజుల పాటు యజ్ఞోపవీత ధారణ చేసుకోవాలన్నారు. గ్రహణం ముగిసిన అనంతరం ఇంటిని శుభ్రంగా నీటితో కడిగి భగవంతుడికి ప్రత్యేక పూజలు చేసి దినచర్య కార్యక్రమాలు చేసుకోవాలని సూచించారు.

వంద పడకలకు గ్రహణం

- **వైద్యుల కొరతతో అందని కార్పొరేట్ వైద్యం**
- **నర్సులు ఫుల్... వైద్యులు నిల్**
- **అంబులెన్స్ ఉన్నా డ్రైవర్ లేని దుస్థితి**
- **టెక్నీషియన్ లేక మూలన పడిన స్కానింగ్‌మిషన్**
- **ప్రైవేటు ల్యాబ్‌ల దందాకు సిబ్బంది సహకారం?**
- **పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రిని వీడని సమస్యలు**

పటాన్‌చెరు : పటాన్‌చెరు వందపడకల ప్రభుత్వ ఆసుపత్రిని సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. కార్పొరేట్ ఆసుపత్రులకు చెక్ పెట్టాలని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో మాత్రం సమస్యలు యథాతథంగానే ఉంటున్నాయి. పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన టంగుటూరి అంజయ్య స్మారక వందపడకల ఆసుపత్రిలో పరిస్థితి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన తయారైంది. కోట్లాది రూపాయలు వెచ్చించి విశాలమైన భవనం, మౌలిక వసతులు కల్పించినా ఆశించిన స్థాయిలో ప్రజలకు వైద్యం అందడం లేదన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పేరుకు వంద పడకల ఆసుపత్రి అని ప్రకటించినా అందుకు తగ్గట్టుగా సేవలు అందుబాటులోకి రాలేదు.

ఆస్పత్రిలో అవసరం మేరకు సిబ్బంది అందుబాటులో లేరు. రోజురోజుకీ రోగుల సంఖ్య పెరుగుతున్నా సేవలు మాత్రం ఆస్థాయిలో అందడం లేదు. పటాన్‌చెరు, రామచంద్రాపురం, జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్ మండలాల నుంచి నిత్యం పెద్దఎత్తున ఆసుపత్రికి రోగులు వస్తున్నారు. అవుట్‌పేషెంట్ల సంఖ్య రెండు వందల పైచిలుకుగా ఉంది. కేవలం డ్యూటీ డాక్టర్లు వారిని పరీక్షించి మందులు ఇచ్చి పంపిస్తున్నారు. సీరియస్ రోగులు వస్తే ఇక్కడ వైద్యం చేయడం కుదరదని సంగారెడ్డి లేదా హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి పంపిస్తున్నారు. ఆసుపత్రిలో కీలకమైన నలుగురు సివిల్ సర్జన్ పోస్టులకు కేవలం ఒక్కరితోనే నెట్టుకు వస్తున్నారు. సహాయకులుగా పనిచేసే సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు మొత్తం 12 ఉండగా అందులో 9 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. అందులో సగానికి పైగా డాక్టర్లు కాంట్రాక్టు పద్ధతిలోనే నియమించారు. మొత్తం 24 మంది నర్సులకుగాను 23 మందిని నియమించారు. ఆసుపత్రిలో ఎంతో కీలకమైన రేడియాలోజిస్ట్ పోస్టు ఇంతవరకు భర్తీ కాలేదు. సర్జరీలు చేసేందుకు కావాల్సిన మత్తుడాక్టర్ అనస్తీషియా పోస్టు సైతం ఇంతవరకు భర్తీ చేయలేదు. ఇక పారామెడికల్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. మొత్తం 19 పారామెడికల్ సిబ్బందికి గాను 13 పోస్టులు ఖాళీగా ఉండటం గమనార్హం. హెడ్‌నర్స్, హెల్త్‌ఇన్‌స్పెక్టర్, రేడియోగ్రాఫర్, ఫిజియోథెరపిస్ట్, డీఆర్‌ఏ, జూనియర్ అనలిస్ట్, రెఫ్రాక్షనిస్ట్, ఆడియోటెక్నీషియన్, ల్యాబ్‌అటెండర్, అంబులెన్స్‌డ్రైవర్, ఎలక్ట్రీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉదయం అవుట్‌పేషెంట్లతో కలకలలాడుతూ సాయంత్రానికి బోసిపోతోంది. మధ్యాహ్నం తరువాత దాదాపు అన్ని రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నారు. రాత్రి ప్రమాదాలకు గురై వచ్చే వారిని గాంధీకి పంపించి చేతులు దులుపుకుంటున్నారు. ఆసుపత్రిలో అంబులెన్స్ ఉన్నా డ్రైవర్ లేకపోవడం గమనార్హం.


పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రి

హైరిస్క్ సెంటర్‌లో సమస్యల తిష్ట

ఆర్భాటంగా ఏర్పాటు చేసిన హైరిస్ సెంటర్‌కు మంచి ఆదరణ లభించింది. నెలకు సరాసరి సుమారు 120 నుంచి 150 వరకు కాన్పులను నిర్వహిస్తున్నారు. పేద, మధ్య తరగతి వర్గాల వారు పెద్ద ఎత్తున సెంటర్‌కు వస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో కాన్పులు భారం కావడంతో ఎక్కువగా వందపడకల ఆసుపత్రిపై ఆధారపడుతున్నారు. కాగా సిబ్బంది కొరత, వసతుల లేమి వల్ల ఆశించిన స్థాయిలో హైరిస్క్ సెంటర్ పనిచేయడం లేదన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అత్యవసర సమయంలో ఆపరేషన్లు చేసేందుకు అనస్తీషియా డాక్టర్ అందుబాటులో లేరు. హైరిస్క్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటి నుంచి భర్తీ చేయలేకపోయారు. ఇక ల్యాబ్ టెస్ట్‌ల నివేదికలను విశ్లేషించే కీలకమైన రేడియాలజిస్ట్ పోస్టు భర్తీ కాలేదు. కేవలం ఇద్దరు గైనకాలజిస్ట్‌ల పర్యవేక్షణలో నెలకు వందకు పైగా కాన్పులు జరుగుతున్నాయి. ఆసుపత్రికి నలుగురు అవసరం కాగా కేవలం ఇద్దరే పనిభారం మోస్తున్నారు. ఇద్దరు గైనకాలజిస్టులలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వసుంధర ఒకరు. ఒక వైపు ఆసుపత్రి నిర్వహణ బాధ్యతతో పాటు మరో వైపు కాన్పుల నిర్వహణ తలకుమించిన భారంగా మారింది. ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో సర్జరీలు చేయడం క్లిష్టంగా మారింది.

సిబ్బంది కొరతతో ప్రైవేటు ల్యాబ్‌లకు

పారామెడికల్ సిబ్బంది కొరతతో ప్రైవేటు ల్యాబ్‌లకు కాసుల పంట కురుస్తోంది. ఆసుపత్రి చుట్టుపక్కలు పది వరకు ప్రైవేటు ల్యాబ్‌లు ఏర్పాటయ్యాయి. ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్ ఉన్నా టెక్నీషియన్ లేడన్న సాకుతో ప్రైవేటు ల్యాబ్‌కు పంపుతున్నారు. ఆసుపత్రి సిబ్బంది లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుని కమీషన్లు తీసుకుంటున్నారన్న ఆరోణలు వ్యక్తం అవుతున్నాయి. హైరిస్క్ సెంటర్‌లో సిబ్బంది కొరతపై ఆసుపత్రి సూపరెంటెండ్ ఉన్నతాధికారులకు అనేక మార్లు నివేదికలు పంపించారు. ఇద్దరు గైనకాలజిస్టులు, ఇద్దరు పిడియాట్రీషియన్లు, ముగ్గురు మెటర్నరీ అసిస్టెంట్‌లు, పదిమంది సానిటేషన్ సిబ్బందిని నియమించాల్సిన అవరసరముంది.



ఆఫీసర్స్ క్లబ్‌ను ప్రారంభిస్తున్న హరీశ్‌రావు, పక్కన వివేక్, వినోద్ తదితరులు

అంతర్జాతీయ స్థాయిలో సిద్దిపేట మార్మోగాలి

వసతులను సద్వినియోగం చేసుకోవాలి ● ఒలింపిక్ స్థాయిలో ఆధునిక స్విమ్మింగ్‌పూల్
విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు అవసరం : మంత్రి హరీశ్‌రావు
హరీశ్‌లాంటి నాయకుడు ఉండడం సిద్దిపేటవాసుల అదృష్టం ● దేశానికి ఐకాన్‌గా జిల్లా
హెచ్‌సీఏ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.వివేక్



తైక్వాండో ప్రదర్శనను తిలకిస్తున్న మంత్రి, తదితరులు

సిద్దిపేట మున్సిపాలిటీ : అంతర్జాతీయస్థాయిలో ఆడగలిగేలా క్రీడాకారులను అందించి సిద్దిపేట పేరును మార్మోగేలా చేయటమే లక్ష్యమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలో మినీ స్టేడియం, ఆఫీసర్స్ క్లబ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన బహిరంగ సభలో మాట్లాడారు. అన్ని రంగాల్లో పట్టుదలగా ముందుకెళ్తున్న సిద్దిపేట పట్టణంలో, ఇప్పటి నుంచి కేవలం జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయస్థాయిలో పాల్గొనేలా క్రీడాకారులను దేశానికి అందించటమే సిద్దిపేట క్రీడాకారుల లక్ష్యంగా ఉండాలని అన్నారు. అన్ని హంగులతో రూపొందించిన మినీ స్టేడియాన్ని పట్టణంలోని క్రీడాకారులకు అందిస్తున్నామని, ఇక దానిని సరిగ్గా ఉపయోగించుకుని మంచి పేరు తెచ్చుకునే బాధ్యత వారిదేనన్నారు. ఇప్పటికే 16 రకాల క్రీడలకు సంబధించిన అధునాతన సౌకర్యాలు మినీ స్టేడియంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక క్రీడాకారుడు తనకు ఎలాంటి సౌకర్యాలు కావాలని కోరుకుంటాడో అలాంటి సౌకర్యాలు అన్నింటినీ కల్పించామని, ఇంకా ఇవి సరిపోకుంటే పెంచుతామని కూడా తెలియజేశారు. ఆధునిక జిమ్ సౌకర్యం, ఒలపింక్‌స్థాయి సౌకర్యాలతో స్విమ్మింగ్ పూల్, క్రీడా కోర్టులు, డ్రెస్సింగ్ రూమ్స్ ఇలా అన్ని రకాల వసతులు కల్పించినట్లు తెలిపారు. ఇప్పటికే అన్ని రంగాల్లో ముందుకెళ్తున్న సిద్దిపేట పట్టణం ఇప్పటి నుంచి క్రీడారంగంలో కూడా ముందుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఎందుకంటే క్రీడా కేంద్రాలను ఏర్పాటు చేయటం గొప్పకాదని, వాటిని సరియైన రీతిలో సద్వినియోగం చేసుకోవటం ముఖ్యమని అన్నారు. క్రీడాకారుల కోరిక మేరకు ఇప్పటికే ఉన్న షటిల్ కోర్టుకు అదనంగా ఇంకో 4 కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ కష్టానికి ప్రతిఫలం కనిపించాలంటే సిద్దిపేట స్టేడియం ప్రతినిధులు ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రీడా పోటీలను నిర్వహించాలని కోరారు. విద్యార్థులకు, యువకులకు శారీరక మానసిక ధృడత్వానికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల వల్ల కలిగే ఏకాగ్రతతో పాటు చదువులో కూడా రాణించవచ్చని తెలిపారు.

ఆఫీసర్స్ క్లబ్ ప్రారంభం

సిద్దిపేట జిల్లా అయ్యాక చాలా మంది జిల్లాస్థాయి అధికారులు ఇక్కడకు వచ్చారని మంత్రి గుర్తుచేశారు. అన్ని శాఖల్లో ఉన్న గెజిటెడ్, జిల్లాస్థాయి అధికారులకు కావలసిన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఆఫీసర్స్ క్లబ్‌ను కూడా ప్రారంభించామని చెప్పారు. ఆఫీసర్లు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మంచి సేవలు అందించగలుగుతారని మంత్రి అన్నారు. అందుకే వారికోసం జిమ్, క్రీడా వసతులు కలిగిన క్లబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ పని చేసి బదీలలపై వెళ్లిన అధికారులు వేరే ప్రాంతాల్లో కూడా సిద్దిపేటను, సిద్దిపేట ప్రజలను గుర్తుంచుకునేలా ఈ క్లబ్‌ను ఏర్పాటు చేశామన్నారు.

సిద్దిపేట రోల్‌మోడల్

మంత్రి హరీశ్‌రావును నాయకుడిగా కలిగి ఉండటం సిద్దిపేట వాసుల అదృష్టమని హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారు జి.వివేక్ అన్నారు. శుక్రవారం ఆయన మినీస్టేడియం, ఆఫీసర్స్ క్లబ్ ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్‌రావుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కలలు కంటున్న బంగారు తెలంగాణ సాధనలో హరీశ్‌రావు అలుపెరుగని సైనికుడిలా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏదైనా రోల్ మోడల్ జిల్లా ఉందంటే అది సిద్దిపేటే అని అన్నారు. సిద్దిపేటకు సంబధించిన ఏదైనా పని ఉందటే ఒకటికి నాలుగుసార్లు గుర్తు చేస్తూ పని పూర్తయ్యేంత వరకు పట్టు వదలడని చెప్పారు. మంచి నాయకుడని, అన్ని విషయాల్లో హరీశ్‌రావును ఆదర్శంగా తీసుకోవచ్చని ప్రశంసల్లో ముంచెత్తాడు. తమ కుటుంబానికి సిద్దిపేట నియోజకవర్గంతో ఎప్పటి నుంచో దగ్గరి సంబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. తమ తండ్రి వెంకటస్వామి సిద్దిపేట నుంచి ఎంపీగా పని చేశారని గుర్తుచేసుకున్నారు. మినీ స్టేడియంలో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు, మెకనైజ్‌డ్ రోలర్, గ్రాస్ రోలర్, కట్టర్ లాంటి సౌకర్యాలను వారం రోజుల్లో అందిస్తామని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జి.వినోద్, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారుఖ్‌హుస్సేన్, పాతూరి సుధాకర్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రామరెడ్డి, జేసీ పద్మాకర్, మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, కౌన్సిలర్లు ప్రవీణ్‌కుమార్, మల్లికార్జున్, వెంకట్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, జావేద్, మోయిజ్, నాయకులు, క్రీడాకారులు తదితరుల పాల్గొన్నారు.



వివేక్‌తో చెస్ ఆడుతూ



మినీ స్టేడియంలో టేబుల్‌టెన్నిస్ ఆడుతున్న మంత్రి హరీశ్‌రావు



బౌలింగ్ వేస్తున్న హరీశ్‌రావు



బ్యాడ్మింటన్ ఆడుతూ పరిగెడుతున్న మంత్రి

ఆరడుగుల ఆల్‌రౌండర్



బ్యాట్‌పట్టిన మంత్రి..



విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడుతున్న హరీశ్‌రావు

సిద్దిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన మినీస్టేడియాన్ని శుక్రవారం మంత్రిహరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా క్రికెట్, వాలీబాల్, చెస్, బ్యాడ్మింటన్, టేబుల్‌టెన్నిస్ తదితర ఆటలు ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచాలని వివిధ ఆటలు ఆడినట్లు మంత్రి తెలిపారు.

– సిద్దిపేట జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు
19. **ప్రకటనలు:** అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. **ప్రకటనలు:** ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11


23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి


26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

			19) ఎ	27) సి	35) బి
			20) సి	28) ఎ	36) సి
1) ఎ	7) ఎ	13) ఎ	21) బి	29) సి	37) బి
2) సి	8) సి	14) బి	22) బి	30) ఎ	38) డి
3) బి	9) ఎ	15) సి	23) డి	31) బి	39) సి
4) సి	10) బి	16) బి	24) సి	32) బి	40) ఎ
5) ఎ	11) ఎ	17) ఎ	25) బి	33) సి	41) బి
6) సి	12) బి	18) సి	26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.

ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్‌ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.

సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్


న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్‌ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.

శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in



దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



ఓరుగల్లు మళ్లీ పునర్వ్యవస్థీకరణ

- వరంగల్, హన్మకొండగా రూరల్, అర్బన్ జిల్లాలు
- మార్పులకు సీఎం అంగీకారం,
- త్వరలో ప్రాథమిక నోటిఫికేషన్

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాల పునర్వ్యవస్థీకరణ మళ్లీ చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలిదశలో పూర్వపు వరంగల్ జిల్లాను పునర్వ్యవస్థీకరించనున్నారు. జిల్లాల్లో భాగంగా వరంగల్ జిల్లా ఆరు ముక్కలయింది. జయశంకర్ భూపాలపల్లి, జనగామ, వరంగల్ ఆర్బన్, వరంగల్ రూరల్, మహబూబాబాద్ జిల్లాలుగా ఏర్పడగా... జిల్లాలోని పలు మండలాలు సిద్దిపేట జిల్లాలో చేరాయి. అయితే ప్రధానంగా వరంగల్ రూరల్, ఆర్బన్ జిల్లాలే గందరగోళంగా మారాయి. హన్మకొండ జిల్లా కేంద్రంగా వరంగల్ ఆర్బన్ ఉండగా... జిల్లా కేంద్రంపై స్పష్టత లేకుండా వరంగల్ రూరల్ ఉంది. పరకాలలో జిల్లా కేంద్రంపెట్టాలని కొందరు, గీసుకొండలో పెట్టాలని ఇంకొందరు ఉద్యమాలు చేస్తున్నారు. అయితే గీసుకొండలో కలెక్టరేట్ కోసం 20 ఎకరాల అసైన్డ్‌భూమిని కూడా సేకరించారు. ఈ వివాదానికి శాశ్వతంగా ఫుల్‌స్టాప్ పెట్టడానికి వరంగల్ అర్బన్, రూరల్ అనే పేర్లను తొలగించి... వరంగల్ అర్బన్ పేరును హన్మకొండగా, రూరల్ పేరును వరంగల్‌గా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనికోసం రెండు జిల్లాల్లోని మండలాలు, ప్రాంతాలను అటుఇటుగా మార్చనున్నారు. వరంగల్ రూరల్‌లో రెండు రెవెన్యూ డివిజన్లు ఉండగా 15 మండలాలున్నాయి. అర్బన్‌లో ఒకటే రెవెన్యూ డివిజన్ ఉండగా 11 మండలాలతో ఈ జిల్లా ఉంది. ఈ జిల్లాలో పూర్వపు కరీంనగర్ జిల్లాకు చెందిన మూడు మండలాలు కూడా ఉన్నాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని వరంగల్ జిల్లా పేరుతో ఏర్పాటు చేయనున్న జిల్లాలో చేర్చాలని నిర్ణయించారు. ఇక వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని హన్మకొండ జిల్లాలో చేర్చాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. దీనికోసం మళ్లీ జిల్లాల పునర్వ్యవస్థీకరణ కోసం ప్రిలిమనరీ నోటిఫికేషన్ విడుదల కానుంది.

ఆ తర్వాత 30 రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ జరిపి ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగి 11 నెలలు పూర్తయింది. అయితే ములుగును జిల్లా చేయాలనే డిమాండ్ ఇప్పటిదాకా సజీవంగా ఉంది. మంత్రి చందూలాల్ కూడా ములుగు జిల్లా కోసం చేయని ప్రయత్నాలు లేవు. రాజకీయంగా బలమైన జిల్లా ఆరుముక్కలు కావడంపై స్థానికులు సంతోషంగా లేరు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఆర్టీసీ బస్‌డిపోల మాదిరిగా జరిగిందని విమర్శలున్నాయి. దాంతో వరంగల్ జిల్లాకు తొలిదశలో న్యాయం చేయాలని సీఎం సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కొందరు సీఎం కేసీఆర్‌తో భేటీ కాగా, జిల్లాల పునర్వ్యవస్థీకరణలో కొన్ని మార్పులు ఆనివార్యమని, త్వరలో చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సమాచారం.

విద్యాకేంద్రంగా అర్బన్

హన్మకొండ జిల్లా కేంద్రంగా ఉన్న వరంగల్ అర్బన్ డిస్ట్రిక్ట్ విద్యాసంస్థలకు కేంద్రబిందువుగా ఉంది. కాకతీయ వర్సిటీతో పాటు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) ఈ జిల్లాలోనే ఉన్నాయి. అత్యున్నత విద్యాసంస్థలకు నెలవుగా ఉన్న హన్మకొండ వరంగల్‌తో పోల్చితే ముందుంది. ఇక వరంగల్ పారిశ్రామిక ప్రాంతం. పారిశ్రామిక కార్యకలాపాలు, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రం ఇదీ. కొత్త కలెక్టరేట్ ఈ ప్రాంతంలో వస్తే ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పలువురు సూచిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీలాగా మారకుండా వరంగల్ పేరుతో జిల్లా ఉండాలని, వరంగల్ పట్టణంలోనే ఉంటే అభివృద్ధికి సూచిక అవుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచిస్తున్నారు.

వీఆర్వోపై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు

కల్హేర్: గృహంలో నిద్రిస్తున్న మాసాన్‌పల్లి వీఆర్వో బాల్‌రెడ్డిని అకారణంగా దూషించడమే కాకుండా, దాడికి పాల్పడిన మాసాన్‌పల్లి సర్పంచ్ గోపాల్, ఇసుక వ్యాపారి దత్తుపై కేసు నమోదు చేసినట్లు కల్హేర్ ఎస్ఐ ఏడు కొండలు శుక్రవారం తెలిపాడు. మహదేవపల్లి శివారులోని ఇసుక డంపుల వద్ద వీఆర్ఏలను కాపలా ఉంచిన వీఆర్వో బాల్‌రెడ్డిని ప్రశ్నించడానికి మాసాన్‌పల్లి చౌరస్తాలోని ఆయన అద్దెకు ఉంటున్న గృహాన్ని గురువారం రాత్రివెళ్లినట్లు ఎస్ఐ తెలిపారు. ఇసుక వద్ద ఎందుకు కాపలా పెట్టావని అకారణంగా దూషించడమే కాకుండా బాల్‌రెడ్డిపై ఇరువురు దాడి చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బాధితుడు బాల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సర్పంచ్ గోపాల్, కామారెడ్డి జిల్లా వెలగనూర్‌కు చెందిన ఇసుక వ్యాపారి దత్తుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఏడుకొండలు తెలిపాడు.

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి



ఆలయ మండపంలో వరలక్ష్మీ వ్రతాలు, అర్చన చేస్తున్న భక్తులు (ఇన్‌సెట్‌లో అమ్మవారు)

వైభవంగా మూలమహోత్సవ వేడుకలు

- వర్గల్ విద్యాధరి క్షేత్రంలో చండీహోమం, వరలక్ష్మీ వ్రతాలు

వర్గల్ : వర్గల్ శంభుగిరి కొండలపై వెలసిన విద్యాధరి క్షేత్రంలో మూల మహోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో భక్తులు వరలక్ష్మీ వ్రతాలు చేశారు. విద్యాసరస్వతి జన్మనక్షత్రమైన మూలనక్షత్రం సందర్భంగా ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఉదయం గణపతి పూజతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ యాగశాలలో చండీ హోమం, ఆలయ మండపంలో లలిత సహస్ర పారాయణం, చిన్నారులకు సాముహిక అక్షర స్వీకారాలు చేయించారు. క్షేత్రంలోని స్వయంభు శంభులింగేశ్వరాలయం, లక్ష్మీగణపతి, శనైశ్చరాలయాలను భక్తులు దర్శించుకున్నారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ భోజన వసతిని కల్పించారు.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

నాచగిరిలో కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

వర్గల్ : వర్గల్ మండలం నాచగిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగం గా శుక్రవారం స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచారించి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు.



విద్యార్థులకు సభ్యత్వ నమోదు కార్డులను అందజేస్తున్న నాయకులు

విద్యార్థులతో సభ్యత్వ నమోదు

- టీఆర్‌ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ పాండుగౌడ్

మర్కుక్: జిల్లాలోని విద్యార్థులందరితో టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు చేయిస్తున్నామని టీఆర్‌ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ పాండు గౌడ్ అన్నారు. మర్కుక్ మండలం పాముల పర్తిలోని బీఎడ్ కాలేజ్‌లో విద్యార్థులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే 35వేల మంది విద్యార్థులకు టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు చేయించామన్నారు. విద్యార్థులు సైతం అంకితభావంతో పని చేయాలని ముందుకొస్తున్నారని తెలిపారు. అనంతరం కళాశాలలో కమిటీని వేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, చందు, శ్రీకాంత్, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

మూడేళ్లయినా ఎదగని మొక్క

- మొదటివిడత హరితహారంలో సీఎం నాటిన మొక్క ఎండుముఖం
- ఇప్పటికే 11 సార్లు.. ఈసారైనా దక్కుతుందో లేదో?

కోహెడ: తెలంగాణను పచ్చని హరిత హారం చేయాలనుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఒక రకంగా చేదు నిజమనే చెప్పాలి. సీఎం కేసీఆర్ హరితహారం మొదటివిడతలో నాటిన



హన్మకొండ సిద్దిపేట ప్రధాన రహదారిపై 2015లో సీఎం కేసీఆర్ నాటిన వేప మొక్క



గురుకుల పాఠశాలలో సీఎం నాటిన స్థలంలో మళ్లీ పెట్టిన మామిడి మొక్క

మామిడిమొక్క ఎండిపోతే దాని స్థానంలో 11 సార్లు మామిడి మొక్కను నాటినా ఆ మొక్క ఎదగకపోవడం గమనార్హం.

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం 2015 జూలైలో మొదటివిడత హరితహారంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సరిహద్దు అయిన కోహెడమండలం బస్వాపూర్ పరిధిలో జ్యోతిరాంతండా వద్ద హన్మకొండ-సిద్దిపేట ప్రధాన రహదారిపై సీఎం కేసీఆర్ మొదటగా వేప మొక్క నాటి జిల్లాలో పర్యటించారు. అలాగే ఇదే మండలంలోని నాగసముద్రాల మోడల్ స్కూల్‌లో కూడా మామిడి మొక్క నాటారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ మొక్క ఎండిపోయింది. పాఠశాల సిబ్బంది సీఎం నాటిన మొక్కకు గుర్తుగా అదే స్థానంలో రెండేళ్లకాలంలో 11 సార్లు మామిడి మొక్క పెట్టి నాటుతున్నారు. అవి కూడా దక్కడం లేదు. మూడో విడతలో భాగంగా మరోసారి మామిడి మొక్కను నాటారు. ఇది ప్రస్తుతం జానెడు ఉంది. ఈ సారి అయినా అది బతుకుతుందో లేదో అని పాఠశాల సిబ్బంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సీఎం నాటిన ప్రదేశంలో ప్రతిసారి మొక్క ఎందుకు ఎండిపోతుందో అని ఆందోళనకు గురౌతున్నారు. సీఎం నాటిన మొక్క స్థలాన్ని సంబంధిత అధికారులు భూసార పరీక్షలు చేసి అదేస్థానంలో సీఎం గుర్తుగా పెద్దమొక్క నాటి ఎదిగేలా చూడాలని పాఠశాల సిబ్బంది , విద్యార్థులు కోరుతున్నారు.

11సార్లు మొక్కను నాటాను
- శంకర్, వాచ్‌మన్



మోడల్‌స్కూల్‌లో నైట్‌వాచ్‌మెన్‌గా పని చేస్తున్నా. సీఎం సారు నాటిన మొక్క ఎండిపోతే ఆ స్థలంలో ఇప్పటి వరకు 11 సార్లు మొక్కను నాటాను. ఈసారైనా పెరుగుందో లేదో చూడాలి.





విద్యార్థులే భోజన సప్లయర్స్

విద్యార్థినులు భోజనసప్లయర్స్ బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేటఅర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి బాలికల రెసిడెన్షియల్ హాస్టల్‌లో స్కూల్ విద్యార్థినులు మధ్యాహ్న భోజనం వడ్డిస్తుండగా 'ఆంధ్రజ్యోతి' కెమెరాలో బంధించింది. - సిద్ది పేట అర్బన్

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు

వేణుగోపాలస్వామి ఆలయం ముస్తాబు

- కోనేరు ప్రక్షాళనకు చర్యలు పూర్తి
- దశాబ్దాల తరువాత అందుబాటులోకి
- నేటినుంచి 3 రోజులపాటు వేడుకలు

చేర్యాల : మండలంలోని ముస్త్యాల గ్రామంలో అతిపురాతనమైన వేణుగోపాల స్వామి ఆలయం ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహోత్సవ వేడుకలకు ముస్తాబవుతోంది. శతాబ్ధాల క్రితం నిర్మించిన ఆలయంలో ధ్వజ స్థంభం నేలకూలి ఏళ్లు గడుస్తున్నా ఎవరూ



వేణుగోపాల స్వామి ఆలయం



ముస్తాబైన స్వాగతతోరణం

పట్టించుకోలేదు. గ్రామస్థులు పున: ప్రతిష్టాపనకు నిర్ణయించారు. స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. ఈ నెల 5నుంచి 7వరకు ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఆలయానికి రంగులు వేసి విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేశారు. గ్రామం మొత్తం తోరణాలు కట్టి అలంకరించారు. ఉత్సవాలకు దూరప్రాంతాల్లోని తమ కుటుంబ సభ్యులు తరలివస్తుండటంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

దశాబ్దాల తర్వాత కోనేరు అందుబాటులోకి

పూర్వం గ్రామంలోని వ్యవసాయ భూములకు నీటినందించిన కోనేరు నిరాధారణకు గురైంది. ధ్వజస్తంభ వేడుకల నిర్వహణకు కోనేరును అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు సంకల్పించారు. ఇటీవల ప్రక్షాళన చర్యలు చేపట్టి పిచ్చి మొక్కలు, చెత్త, చెదారం తొలగించారు. శతాబ్ధాల క్రితం నిర్మించిన కోనేరు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది. గతంలో కోనేరు వైపునకు వెళ్లాలంటేనే జంకిన స్థానికులు ప్రస్తుతం లోపలికి వరకు వెళ్లి ఆనందంతో ఉబ్బితబ్బిబవుతున్నారు.



చెక్కుచెదరని కోనేరులోని అర్ధభాగం